APTEL 2009/31957
NEELAGIRI VARTHA TELUGU DAILY

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్: | శుక్రవారం, 24 అక్టోబర్ 2025 , | సంపుటి : 17 | సంచిక : 57 | పేజీలు 12 | వెల : 5/-



## కొత్తగూడెంలో ప్రయోగాత్మకంగా ప్లాంటు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి : సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో చర్యలో భాగంగా కీలక ఖనిజ రంగంలో కూడా ప్రవేశించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ దిశగా మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది.

వివరాలు 2లో..

## ఆ స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు

### హనుమకొండలోని తేజస్వి స్కూల్ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన



**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త:** హనుమకొండలోని నయీమ్ నగర్ లో ఉన్నటువంటి తేజస్వి స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి..నెల రోజుల కిందట ఒక విద్యార్థి ఆడుకుంటూ కింద పడి హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడంతో భారీ ఎత్తున బంధువుల వచ్చి ఆందోళన చెప్పటారు.ఈ ఘటన మరువక ముందే నాలుగవ తరగతి చదువుతున్న బానోతు సుజిత్ ప్రేమ్ అనే విద్యార్థి క్లాస్ రూమ్ లోనే కింద పడడంతో స్కూల్ యాజమాన్య హాస్పిటల్ కి తీసుకెళ్లారు.విద్యార్థికి పరీక్షించి డాక్టర్లు బ్రెయిన్ డెడ్ కావడంతో చనిపోయాడని నిర్ధారణ వరుసగా తేజ స్కూల్లో జరుగుతున్న సంఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి సంఘటనలకు గల కారణాలను కనుగొనాలని విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు.



## తెలంగాణ పదో తరగతి ఫీజుల షెడ్యూల్ విడుదల

హైదరాబాద్, నీలగిరి వార్త తెలంగాణలో పదో తరగతి ఫైనల్ పరీక్ష ఫీజు చెల్లింపు తేదీలను డైరెక్టర్ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రకటించింది. అక్టోబరు 30వ తేదీ నుంచి నవంబర్ 13 లోపు పాఠశాల హెడ్‌మాస్టర్లకు విద్యార్థులు ఫీజు చెల్లించాలని తెలిపింది. హెచ్ఎంలు ఆన్‌లైన్ ద్వారా నవంబర్ 14 లోపు ఫీజు చెల్లింపు చేయాలని, విద్యార్థుల డేటాను నవంబర్ 18 లోపు డీఈవోలకు అందించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. రూ.50 ఆలస్య రుసుముతో నవంబర్ 29 వరకు, రూ.200 ఆలస్య రుసుముతో డిసెంబరు 2 నుంచి 11వ తేదీవరకు, రూ.500 ఆలస్య రుసుముతో డిసెంబరు 15 నుంచి 29 వరకు పదో తరగతి పరీక్ష ఫీజు చెల్లించేందుకు విద్యార్థులకు అవకాశం కల్పించారు.

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం



### 'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి

### పభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది

### పార్టీ నేతలకు కెసిఆర్ దిశానిర్దేశం

**హైదరాబాద్,నీలగిరి వార్త:** జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించా రు.“కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకో వాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి” అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు. రెండు గంటలకి పైగా ఈ సమావేశం

-మిగతా 2లో

## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

### ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేత

### గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్డినెన్స్ బిల్లు

**హైదరాబాద్,నీలగిరి వార్త :** తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచాయతీరాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ

-మిగతా 2లో

## హైకోర్టు తీర్పు తర్వాతే స్థానికంపై నిర్ణయం



02

### ఇందుకోసం 7న మరోసారి మంత్రివర్గ సమావేశం

### 2028 జూన్ నాటికి ఎస్సెల్బీసీ టన్నెల్ పూర్తి

### 1,500 మెగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజీ ప్లాంట్‌కు తీర్మానం

### క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పొంగులేటి

## త్వరలో సమగ్ర లైఫ్ సైన్సెస్ పాలసీ

### 5 లక్షల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యం

### 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ' మా నినాదం: మంత్రి శ్రీధర్‌బాబు

### పెట్టుబడులు పెట్టాలని ఆస్ట్రేలియా కంపెనీలకు పిలుపు

హైదరాబాద్: తెలంగాణలో త్వరలోనే 'సమగ్ర లైఫ్ సైన్సెస్ పాలసీ'ని తీసుకొస్తామని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. లైఫ్ సైన్సెస్ రంగంలో 2030 నాటికి కొత్తగా రూ.లక్ష కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చి.. 5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్', విక్టోరియా రాష్ట్ర ప్రభుత్వ సంయుక్త నిర్వహణలో మెల్‌బోర్న్‌లో నిర్వహిస్తున్న 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో మంత్రి గురువారం కీలకోపన్యాసం చేశారు. గత రెండేళ్లలో తెలంగాణ లైఫ్ సైన్సెస్ రంగం సాధించిన పురోగతి, భవిష్యత్తు ప్రణాళికలు, అవకాశాలు, పెట్టుబడులకు అనుకూలతలను ఆయన వివరించారు. తెలంగాణను 'గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్'గా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను మంత్రి వెల్లడించారు. “దేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)లో తెలంగాణ వాటా 5 శాతం కంటే ఎక్కువగా ఉంది. 2024-25లో తెలంగాణ జీఎస్‌డీపీ వృద్ధి రేటు 8.2 శాతం కాగా.. జాతీయ సగటు 7.6 శాతం మాత్రమే. గత 20 నెలల్లో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాగా, ఇందులో లైఫ్ సైన్సెస్ వాటా రూ.63 వేల కోట్లు. లైఫ్ సైన్సెస్ ఎగుమతులు గత ఏడాది ఏప్రిల్-డిసెంబరు మధ్య కాలంలోనే రూ.26 వేల కోట్ల మార్కును దాటాయి. లైఫ్ సైన్సెస్ ఆఫీస్ లీజింగ్ 2022లో 0.6 మిలియన్ చదరపు అడుగులు ఉండగా.. 2024లో ఏకంగా నాలుగు రెట్లు పెరిగి 2.4 మిలియన్ చదరపు అడుగులకు చేరింది. మా నినాదం 'ఇన్వెంట్ ఇన్ తెలంగాణ'. సెల్ అండ్ జీన్ థెరపీ, బయోలాజిక్స్ అండ్ బయోసిమిలర్స్, ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్లు, కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్, డయాగ్నస్టిక్స్, మెడ్‌టెక్, ఏఐ ఆధారిత డిజిటల్ హెల్త్, హెల్త్‌టెక్, ఏపీఐ బల్క్ డ్రగ్ ఉత్పత్తి, ఫార్మా ప్యాకేజింగ్, గ్లాస్ ట్యూబింగ్, ట్రాన్స్‌లేషనల్ బయోటెక్ రీసెర్చ్, ఏఐ ఆధారిత డ్రగ్ డిస్కవరీ, జీనోమిక్స్, గ్రీన్ బయో మాన్యుఫ్యాక్చరింగ్, అగ్రి బయోటెక్, యానిమల్ హెల్త్ తదితర రంగాల్లో తెలంగాణలో అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలి” అని మంత్రి శ్రీధర్‌బాబు ఆస్ట్రేలియా కంపెనీలను కోరారు.





## రేవంత్ పాలనలో...

# దర్జాగా సెటిల్‌మెంట్లు

### ఎవరికీ వచ్చినట్టు వారు దోచుకుంటున్నారు

### కాంగ్రెస్ అవినీతిలో అధికారులు భాగస్వామ్యం కావొద్దు

02

### సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

## హైదరాబాద్ అభివృద్ధికి చంద్రబాబుకు సంబంధమే లేదు

### ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి



**అమరావతి:** హైదరాబాద్‌ను అభివృద్ధి చేసింది ఏపీ సీఎం చంద్రబాబు కాదని, అది ఆయన భ్రమేనని ఏపీ మాజీ సీఎం జగన్మోహన్‌రెడ్డి అన్నారు. 20 ఏళ్లపాటు హైదరాబాద్‌తో చంద్రబాబుకు సంబంధమే లేదని విమర్శించారు. హైటెక్ సిటీకి నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్ శంకుస్థాపన చేయగా హైటెక్ సిటీ అభివృద్ధి తన వల్లేనంటూ బీరాలు పలుకుతున్నారని పేర్కొన్నారు. తాడేపల్లి నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కూటమి పాలన, చంద్రబాబు వ్యవహారశైలీపై విరుచుకుపడ్డారు. 2003-04లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాం నుంచే హైదరాబాద్‌లో నిజమైన అభివృద్ధి మొదలైందని పేర్కొన్నారు. కేసీఆర్ రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేయడంతో హైదరాబాద్ నగరం శరవేగంగా అభివృద్ధి చెందిందని ప్రశంసించారు. కానీ

-మిగతా 2లో

## పోచారం ఎంపీ ఈ ఘటనపై ఈటల రాజేందర్ ఆగ్రహం

### గోరక్షకునిపై దాడిని తీవ్రంగా ఖండించిన బీజేపీ నేతలు

### గోరక్షకుడు ప్రశాంత్‌ను పరామర్శించిన రాంచందర్రావు, ఈటల

### గోవుల అక్రమ రవాణాపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి: ఎంపీ ఈటల



**మేడ్చల్ జిల్లా పోచారం నీలగిరి వార్త:** మేడ్చల్ నియోజకవర్గం లోని ఘట్‌కేసర్ వద్ద గోవుల అక్రమ తరలింపును అడ్డుకునే ప్రయత్నంలో తీవ్రంగా గాయపడిన గోరక్షకుడు లిప్రశాంత్ (సోను)లిను రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్రావు మరియు ఎంపీ ఈటల రాజేందర్ గురువారం రోజు యశోద ఆసుపత్రిలో పరామర్శించారు. ప్రస్తు తం చికిత్స పొందుతున్న ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని వారు వైద్యులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేం దర్ మాట్లాడుతూ, ఈ దాడిని తీవ్రంగా ఖండిం చారు. గోవులను తరలిస్తున్నవారికి ఎంఐఎం నేతల మద్దతు ఉందని, వారికి కాంగ్రెస్ నాయ కులు అండదండలు ఇస్తున్నారని ఆయన తీ వ్రంగా హెచ్చరించారు. ఈ ఘటనకు రాష్ట్ర ప్ర భుత్వ బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. “మన దేశంలో గోవులను

-మిగతా 2లో

## ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు



### ప్రజల సమస్యలపై గళమెత్తుతూనే ఉంటాం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత

**యాదగిరిగుట్ట,నీలగిరి వార్త:** రాష్ట్రంలో 19 ఏళ్ల క్రితం ఎన్జీవోగా పుట్టిన తెలంగాణ జాగృతి సంస్థ ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వ కుంట్ల కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యకర్తలతో

-మిగతా 2లో



## పట్టేశారు సెమీస్ బెర్తు

### శతకాలతో చెలరేగిన స్మృతి, ప్రతీక

### మెరిసిన జెమీమా, రేణుక, క్రాంతి

### న్యూజిలాండ్‌పై భారత్ ఘనవిజయం

వరుసగా మూడు ఓటములతో ప్రమాదంలో సెమీస్ అవకాశాలు! ఇప్పటికే మూడు సెమీస్ బెర్తులు ఖరారైపోగా.. మిగిలిన ఏకైక బెర్తు కోసం తనతో కలిసి పోటీలో ఉన్న న్యూజిలాండ్‌తో కీలక పోరు! గత మ్యాచ్‌లో గెలిచే అవకాశముండీ ఒత్తిడికి గురై ఓడిపోయిన జట్టు.. చావోరేవో మ్యాచ్‌లో ఎలా ఆడుతుందో అని భారత అభిమానుల్లో ఆందోళన! కానీ ఆట మొదలయ్యాక ఆందోళన అంతా ఎగిరిపోయింది. ఛాంపియన్లలా ఆడిన మనమ్మాయిలు.. కివీస్‌ను అలవోకగా ఓడించి సెమీస్ బెర్తును సొంతం చేసుకున్నారు. మహిళల వన్డే ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ ఓటముల తర్వాత భారత జట్టు గెలుపు బాట పట్టింది. గురువారం 53 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను

-మిగతా 2లో



# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

-మొదటి పేజీ తరువాయి

కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకున్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని.. ఈ క్రమంలో ఉపఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్. కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్.జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికల పైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.



# పోచారం ఎంపీ ఈ ఘటనపై ఈటల రాజేందర్ ఆగ్రహం

-మొదటి పేజీ తరువాయి

పూజిస్తారు. గోమాతలను రక్షించడానికి సనాతన ధర్మాన్ని నమ్మిన భక్తులు నిరంతరం కృషి చేస్తున్నారు. కానీ, కొందరు రాజకీయ నాయకులు అండదండలతో ఉన్న అక్రమార్కులు వీరిపై దాడులు చేస్తున్నారు," అని ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ దాడికి పాల్పడిన వారిని పోలీసులు వెంటనే అరెస్ట్ చేసి, చట్టప్రకారం కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే, ప్రశాంత్ కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేదంటే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు.రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్రావు కూడా ఈ దాడిని హేయమైన చర్యగా అభివర్ణించారు. గోవుల రక్షణకు కృషి చేస్తున్న కార్యకర్తలపై దాడులు చేయడం అన్యాయమన్నారు. గోవుల అక్రమ రవాణాపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని, గోరక్షకులకు భద్రత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కొత్తగూడెంలో ప్రయోగాత్మకంగా ప్లాంటు



**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :** సింగరేణి సంస్థ వ్యాపార విస్తరణలో చర్యలో భాగంగా కీలక ఖనిజ రంగంలో కూడా ప్రవేశించాలని నిర్ణయించిన నేపథ్యంలో ఈ దిశగా మరో ముందడుగు వేసింది. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు సింగరేణి ప్రాంతంలో రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ గుర్తించి ఉత్పత్తి చేయడానికి ఒక ప్రయోగాత్మక ప్లాంటు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించింది. ఈ మేరకు హైదరాబాద్ సింగరేణి భవన్ కేంద్రంగా గురువారం కేంద్ర ప్రభుత్వ పరిశోధన సంస్థ ఎన్.ఎఫ్.టి.డి.సి నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్ మెంట్ సెంటర్ తో ఒప్పందం చేసుకుంది. ఈ కార్యక్రమంలో సింగరేణి సంస్థ తరఫున ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్, ఎన్.ఎఫ్.టి.డి.సి. డైరెక్టర్ బాలసుబ్రమణియన్ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ వివరాలను ఛైర్మన్ మరియు ఎండీ ఎన్. బలరామ్ వివరిస్తు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యలను మరింత వేగవంతం చేస్తుందని అన్నారు. సింగరేణి ప్రాంతంలో లభ్యమవుతున్న రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ఉనికిని తెలుసుకోవడం, ఉత్పత్తి చేయడం, ప్రయోగాత్మకంగా పరిశోధన కేంద్రాన్ని కొత్తగూడెం ప్రాంతంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, అవసరమైన సాంకేతిక సహాయాన్ని ఎన్.ఎఫ్.టి.డి.సి సంస్థ నుంచి తీసుకుంటున్నామన్నారు. ఈ ప్రయోగాత్మక ప్లాంట్ లో సింగరేణి ఓవర్ బర్డెన్ మట్టిలో లభించే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ తో పాటు, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను, ఇతర వేస్ట్ మెటీరియల్స్ లోను లభ్యమయ్యే రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ ను గుర్తిస్తామని, ప్రయోగాత్మకంగా వీటిని ఉత్పత్తి చేయడం కూడా జరుగుతుందన్నారు. రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ లభ్యతా శాతం, ఉత్పత్తికి గల అవకాశాలు, వ్యాపార కోణంలో లాభదాయకత తదితర విషయాలను దృష్టిలో పెట్టుకొని తదుపరి పెద్ద ఎత్తున ప్లాంట్లను ఏర్పాటు చేసే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా ఎన్.ఎఫ్.టి.డి.సి ఉన్నతాధికారులు మాట్లాడుతు, సింగరేణి సంస్థలో తాము ఇప్పటికే పరిశోధనలు ప్రారంభించామని, కొన్ని కీలక ఖనిజాలు ఓవర్ బర్డెన్ మట్టిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం నుండి వెలువడే ఫ్లై యాష్ లోను ఉన్నట్లు గుర్తించామని, కొత్తగా స్థాపించనున్న పైలెట్ ప్లాంటు ద్వారా మరింత సమగ్రమైన సమాచారం లభించనుందన్నారు. సింగరేణి సంస్థతో కలిసి పనిచేయడం తమకెంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి డైరెక్టర్ పి అండ్ పి కె.వెంకటేశ్వర్లు, జీఎం కో ఆర్డినేషన్, మార్కెటింగ్ టి. శ్రీనివాస్, జీఎం బిజినెస్ డెవలప్మెంట్ రాందాస్, జీఎం ఎక్స్ ప్లోరేషన్ శ్రీనివాసరావు, ఎన్.ఎఫ్.టి.డి.సి డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టేశారు సెమీస్ బెర్తు

ఓడించి సెమీస్‌లో అడుగు పెట్టింది. వర్షం వల్ల డక్‌వర్త్ లూయిస్ పద్ధతిలో ఫలితం తేలిన మ్యాచ్‌లో 44 ఓవర్లలో 325 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన కివీస్ 8 వికెట్లకు 271 పరుగులే చేయగలిగింది. ఆ జట్టులో బ్రూక్ హాలిడే (81బీ 84 బంతుల్లో 9x4, 1x6), ఇసబెల్లా గేజ్ (65 నాటౌట్‌బీ 51 బంతుల్లో 10x4), అమేలియా కెర్ (45బీ 53 బంతుల్లో 4x4) పోరాడారు. భారత బౌలర్లలో రేణుక సింగ్ (2/25), క్రాంతి గౌడ్ (2/48), ప్రతీక రావల్ (1/19) రాణించారు. మొదట ఓపెనర్లు ప్రతీక రావల్ (122బీ 134 బంతుల్లో 13x4, 2x6), స్మృతి మంధాన (109బీ 95 బంతుల్లో 10x4, 4x6) శతకాలకు జెమీమా రోడ్రిగ్స్ (76 నాటౌట్‌బీ 55 బంతుల్లో 11x4) మెరుపులు తోడవడంతో భారత్ నిర్ణీత 49 ఓవర్లలో 3 వికెట్లకు 340 పరుగుల భారీ స్కోరు సాధించింది.




# ప్రజలు కోరుకుంటే రాజకీయ పార్టీగా మారొచ్చు

-మొదటి పేజీ తరువాయి

కలిసి యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీన రసింహస్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైకుంఠ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. తెలంగాణ జాగృతి సివిల్ సొసైటీ ఆర్గనైజేషన్ గా ఉన్నా ప్రజల సమస్యలపై గళ మెత్తిందన్నారు. ఇకపైనా అదే వైఖరిని కంటిన్యూ చేస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ప్రజల తరపున మాట్లాడామని, ఏం చేస్తే ప్రజలకు మంచి జరుగుతుందో తెలంగాణ జాగృతి తన గళాన్ని వినిపించిందని అన్నారు. ప్రజల తరఫున పోరాడాలంటే రాజకీయ పార్టే కానవసరం లేదన్న ఆమె.. కానీ ప్రజలు కోరుకుంటే మాత్రం తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారవచ్చని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళలో అనేక ప్రాంతీయ పార్టీలు ఉన్నాయన్నారు. తెలంగాణ జాగృతి కూడా రాజకీయపార్టీగా మారడం కూడా పెద్ద విషయం కాద న్నారు. కానీ సమయం, సందర్భంగా వచ్చిన ప్పుడు జాగృతి సంస్థ కూడా రాజకీయ పార్టీగా ఆవిర్భవించవచ్చని స్పష్టం చేశారు.



రాజకీయ పార్టీల వల్ల ప్రజలకు మంచి జరగాలనేది తమ సంకల్పమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలు తెలుసుకోవడం కోసమే ఈ నెల 25న నిజామాబాద్ లో తెలంగాణ జాగృతి జనం బాట యాత్రను ప్రారంభించి నాలుగు నెలల పాటు నిర్విరామంగా కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అందరి సలహాలు, సూచనలతో యాత్రను నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

# రేవంత్ పాలనలో... దర్జాగా సెటిల్‌మెంట్లు

## సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్, నీలగిరి వార్త:** సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో కేవలం సెటిల్‌మెంట్లు తప్ప ఏమీ నడవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. ఒక మంత్రి ఇంటికి టాస్క్ ఫోర్స్ పోలీసులను ముఖ్యమంత్రి పంపడం, నిందితుని స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని మాయమైపోవడం ఎప్పుడూ చూడలేదు. స్వయంగా ముఖ్యమంత్రి అనుచరుడు, ఆప్తుడు రోహిన్ రెడ్డి బెదిరించారని, తుపాకీ రేవంత్ రెడ్డే ఇచ్చిండని మంత్రి కుమార్తె చెప్పారన్నారు. ముఖ్యమంత్రే తుపాకీ ఇచ్చి పంపించాడని ఆరోపణ చేసినప్పుడు, సీఎం సిగ్గు లేకుండా మౌనంగా ఉన్నాడని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి సిగ్గు ఉంటే కనీసం ఈ అంశంపైన స్పందించాలని డిమాండ్‌చేశారు. రేవంత్ రెడ్డి వంటి బలహీన ముఖ్యమంత్రిని ప్రపంచంలో ఎప్పుడూ చూడలేదని, స్వయంగా నీపైన మంత్రి బిడ్డే ఆరోపణలు చేస్తే ఆ మంత్రినీ పక్కకు జరపలేవు. స్వయంగా నీ మంత్రులు మీపై ఆరోపణలు చేస్తున్నా కనీసం వారిని ముట్టుకోలేని బలహీన ముఖ్యమంత్రివి అని ధ్వజమెత్తారు. తన పరిపాలన పైన, మంత్రుల పైన ఎలాంటి పట్టు లేదని తేలిపోయిందన్నారు. దావూద్ ఇబ్రహీం లాంటి ముఖ్యమంత్రిని తరిమేసుకుంటేనే తెలంగాణకు పట్టిన శనిపోతుందన్నారు. కాంగ్రెస్ అవినీతికి ప్రభుత్వ అధికారులు కూడా భయపడుతున్నారని అన్నారు. వీరి వాటాల పంచాయతీలో మాకు భాగస్వామ్యం వద్దు, మాకు సంబంధం లేదంటూ అధికారులు పారిపోతున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులను తప్పుడు పనులు చేయమని వేధించడం వల్లనే వారు వాలంటరీ తీసుకుంటున్నారని ఆరోపించారు. మంచి అధికారులు కూడా పారిపోయేలా చేసే దండుపాళ్యం ముఠా రాష్ట్రంలో ఉందని హెచ్చరించారు. తను చెప్పిన పని చేయలేదని చెప్పి సీనియర్ ఐఏఎస్ రిజ్వీ వీఆర్ఎస్ తీసుకుంటే కూడా, ఆయన రాజీనామా ఆమోదించవద్దని జూపల్లి కృష్ణారావు కోరారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలకు, అక్రమాలకు భాగస్వాములు అయితే, అధికారులు వత్తాసు పలికితే గతంలో మాదిరి జైలుకు వెళ్లవలసి వస్తుందని హెచ్చరించారు. గతంలో మాదిరి అధికారులకు శిక్ష కూడా పడుతుందని పేర్కొన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అవినీతి విలయతాండవం చేస్తున్నదని ఆందోళన వ్యక్తంచేశారు. ముఖ్యమంత్రి వేల కోట్లు సంపాదిస్తుంటే, మేము వందల కోట్లయినా సంపాదించవద్దా అని మంత్రులు పోటీ పడుతున్నారన్నారు. గన్నులు పెట్టి బెదిరించడంతో ఇందిరమ్మ రాజ్యంలో వ్యాపారవేత్తలు తమ వ్యాపారాలు చేసుకోలేకపోతున్నారని తెలిపారు. పారిశ్రామికవేత్త నెత్తిన గన్ను పెట్టి బెదిరించారు అని పోలీసులు వెతుకుతున్న నిందితుడిని అరెస్టు చేయొద్దంటూ మంత్రిగారి కుమార్తె ఆపితే.. స్వయంగా మంత్రి తన కారులో తీసుకొని వెళ్ళిపోయినా ఇప్పటిదాకా ఎలాంటి చర్యలు ఎందుకు లేవని నిలదీశారు. రెండు మూడు రోజులపాటు తిట్టుకొని సిగ్గు లేకుండా ముఖ్యమంత్రి, మంత్రి ఇద్దరు కలిసి శాలువాలు కప్పుకుని స్వీట్లు పంచుకున్నారని మండిపడ్డారు. వాటాల పంచాయితీ, అవినీతి సొమ్ముల పంపకాలు, టెండర్ల రిగ్గింగ్ ఇవన్నీ కూడా కాంగ్రెస్ ఇంటి పంచాయతీ లెక్క మారిపోయాయన్నారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యమేలుతుంటే, మంత్రులు, ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ఇంత రాచకం కొనసాగుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. పరిశ్రమల యజమానులకు తుపాకీలు పెట్టినప్పుడు, వాటాల పంచాయతీతోనే మంత్రులు బజారుకెక్కినప్పుడు, సీనియర్ అధికారులు పారిపోతుంటే.. రాష్ట్రంలోని పోలీసు యంత్రాంగం ఏం చేస్తున్నది? అని ప్రశ్నించారు. పోలీసులు మాత్రం గన్ ఇచ్చింది కొండా మురళి, బెదిరించింది కొండా సురేఖ, ఓఎస్‌డీ సుమంత్ అని చెప్తున్నారని, రెండు అంశాల్లో కూడా బెదిరింపులు గన్నుతో జరిగాయనేది వాస్తవం. కానీ ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ఈ మొత్తం వ్యవహారంలో రాష్ట్ర డీజీపీ ఎందుకు మౌనంగా ఉన్నారని నిలదీశారు. మా కార్యకర్తలను జైల్లో పెట్టిన పోలీసులు, కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రయోజనం చేకూర్చేలా పనిచేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని కొంతమంది పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల కన్నా దారుణంగా పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. నిజంగా డీజీపీకి నిజాయితీగల పేరు ఉంటే గన్నుల బెదిరింపు వ్యవహారంలో చర్యలు తీసుకుని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈ అంశంలో ఉత్తమ్ కుమార్ రెడ్డిని విచారణ చేసి ఆయన అభిప్రాయాన్ని రికార్డు చేయాలని కోరారు. సుమంత్‌ను విచారించి నిజానిజాలు బయటపెట్టాలన్నారు. ఈ మొత్తం గన్నుతో గురిపెట్టిన సంఘటనలో కచ్చితంగా పోలీసులు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సోదరుడు 15 ఎకరాలు, కొండా సురేఖ 15 ఎకరాలు తీసుకొని మొత్తం 30 ఎకరాల భూమి పంచాయితీ పెట్టుకున్నారు మంచిరేవులలో. ఈ భూమి మొత్తం నాకు కావాలంటే, నాకు కావాలి అని మంత్రి, రేవంత్ రెడ్డి, కొండా సురేఖ కోట్లాడుతున్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా మొత్తం బయటపెట్టుకొని తిరిగి రాష్ట్రానికి ఏం సందేశం ఇస్తుంది కాంగ్రెస్ పార్టీ?. గతంలోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పారు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే కుక్కలు చింపిన విస్తరులా చేస్తారు అని. మంత్రులు కాంట్రాక్టులు, కమిషన్ల వ్యవహారాన్ని ఇంటి పంచాయితీగా మార్చారు. పొంగులేటి నా టెండర్లలో తలదూర్చారని మంత్రి కూతురు స్వయంగా చెప్పింది. బెదిరింపులు, టెండర్ల రిగ్గింగు ఇంత బహిరంగంగా దేశ చరిత్రలో ఏనాడు జరగలేదు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఫోన్ చేశాను అనే మంత్రి కూతురు చెప్పినప్పుడు, ఉత్తమ్ కుమార్ రెడ్డిని పిలిచి పోలీసులు విచారించరా?. ఉత్తమ్ కుమార్ రెడ్డి నియోజకవర్గంలోని దక్కన్ సిమెంట్ కంపెనీ యజమానిపైన గన్ను గురిపెట్టినప్పుడు కనీసం ఉత్తమ్ కుమార్ రెడ్డిని, రోహిన్ రెడ్డిని, సుమంత్‌ను ఎవర్ని కూడా పోలీసులు విచారించలేదు. ఇంత దారుణంగా బహిరంగంగా అవినీతి అంశంపైకి వచ్చినా, బెదిరిం పులు బయటపడినా బీజేపీ నేతలు స్పందించడం లేదు. తెలంగాణలో బీజేపీ-కాంగ్రెస్ జాయింట్ వెంచర్ పరిపాలన నడుస్తున్నది. బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు, అమిత్ షా వంటి వాళ్ళు ఎవరు కూడా మాట్లాడడం లేదు. కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు కూడా మౌనంగా ఉన్నాయి. అందుకే తెలంగాణ రాష్ట్రాన్ని బీజేపీ ఏమాత్రం కాపాడలేదని మేము చెప్తున్నాం. కాంగ్రెస్ పరిపాలనలో పరిపాలన లేదు, ప్రజా పాలన లేదు. కేవలం అరాచకాలు, అవినీతి, బెదిరింపులు, కమీషన్లు, టెండర్ల రిగ్గింగ్ అన్నీ నడుస్తున్నాయి.

# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

-మొదటి పేజీ తరువాయి

శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు. 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.

# హైకోర్టు తీర్పు తర్వాతే స్థానికంపై నిర్ణయం

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించింది. బీసీ రిజర్వేషన్లపై ఇప్పటికే హైకోర్టు మధ్యంతర తీర్పు, సుప్రీంకోర్టు తీర్పుల నేపథ్యంలో.. న్యాయ నిపుణుల సలహాలు, సూచనల ప్రకారం ప్రభుత్వం ముందుకు వెళ్లాల్సి ఉంటుందని క్యాబినెట్ నిర్ణయించింది. బీసీలకు 42% రిజర్వేషన్ల అంశం వచ్చే నెల 3న హైకోర్టులో విచారణకు రానుంది కాబట్టి.. ఆ రోజున వెలువడే ఆదేశాలకు అనుగుణంగా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. వచ్చే నెల 7న రాష్ట్ర మంత్రివర్గం మరోసారి సమావేశమై స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకోవాలని తీర్మానించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. ఆస్ట్రేలియా పర్యటనలో ఉన్నందున.. ఈ సమావేశానికి ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరు కాలేదు. క్యాబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు జూపల్లి కృష్ణారావు, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్‌లతో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విలేకరుల సమావేశంలో వెల్లడించారు.

**టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా..**

ప్రపంచంలోనే పొడవైన ఎస్సెల్బీసీ సొరంగం పనులను పునరుద్ధరించాలని మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. మిగిలిన సొరంగం పనులను అత్యాధునిక డ్రిల్లింగ్ నైపుణ్యంతో చేపట్టాలని నిర్ణయించింది. గ్రావిటీ ద్వారా 3.50 లక్షల ఎకరాలకు నీళ్లను అందించటంతో పాటు.. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు సాగు, తాగునీటిని అందించే ఎస్సెల్బీసీ ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని తీర్మానించింది. ఇప్పటి వరకు సొరంగం తవ్వకానికి వాడిన టన్నెల్ బోరింగ్ మిషన్ కాకుండా.. అధునాతన డ్రిల్లింగ్ పద్ధతులను అనుసరించేందుకు క్యాబినెట్ అనుమతించింది. అంచనా వ్యయంలో ఎలాంటి మార్పు లేకుండా.. మిగిలిన పనులు కూడా పూర్తి చేసేందుకు కాంట్రాక్టు ఏజెన్సీ ముందుకొచ్చింది. అదే కాంట్రాక్టు కంపెనీకి సొరంగం తవ్వకం పూర్తి చేసే పనులు అప్పగించేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 44 కిలోమీటర్ల సొరంగంలో రెండు వైపుల నుంచి ఇప్పటి వరకు 35 కిలోమీటర్ల సొరంగం తవ్వకం పూర్తయింది. ఫిబ్రవరి 22న జరిగిన దురదృష్టకర ప్రమాదంతో పనులు ఆగిపోయాయి. మిగిలిన 9 కిలోమీటర్ల సొరంగ మార్గం తవ్వడానికి అడవికి, పర్యావరణానికి, వన్యప్రాణులకు ఇబ్బంది లేకుండా.. అత్యాధునిక పరిజ్ఞానాన్ని వాడాలని మంత్రివర్గం నిర్ణయించింది. 2028 జూన్ నాటికి ఎస్సెల్బీసీ నిర్మాణాన్ని పూర్తి చేయాలని గడువుగా నిర్ణయించుకుంది. ఈ టన్నెల్‌ను పూర్తి చేయడం ద్వారా ఫ్లోరైడ్ రహిత ప్రాంతంగా నల్గొండను తీర్చిదిద్దవచ్చు.

# ..చంద్రబాబుకు సంబంధమే లేదు

-మొదటి పేజీ తరువాయి

చంద్ర బాబు నిజాలను ఎప్పుడు అంగీకరించరని తెలిపారు. ఏపీ ఉద్యోగులకు బాబు అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఎన్నికలయ్యాక, ఉద్యోగులకు మెరుగైన పీఆర్సీ, ఐఆర్ గురించి, అనేక వాగ్దానాలు చేశారని గుర్తు చేశారు. ఉద్యోగులకు జీపీఎస్ లేదు. ఓపీఎస్ లేదని, ఉద్యోగులను మోసం చేసి వికృత ఆనందం పొందుతున్నారని ఆరోపించారు. ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు రావడం లేదని పేర్కొన్నారు. వైసీపీ హయాంలో ఉద్యోగులకు 11 డీఏలు ఇచ్చిన ఘనత తమదేననని అన్నారు.

నీలగిరి వార్త
మన కోసం మన వార్త
03
శుక్రవారం
24.10.2025

# రాచకొండ కాల్పుల ఘటనపై ఎల్కతుర్తి బీజేపీ ఆగ్రహం

ఎమ్ఐఎమ్ గుండాలకు దీటుగా సమాధానం ఇస్తాం"

ఎల్కతుర్తి బీజేపీ మండల అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి

అక్టోబర్ 23:



రాచకొండ కమిషనరేట్ పరిధిలో గోశాల నిర్వాహక ప్రతినిధి సోనూ సింగ్‌పై జరిగిన కాల్పుల ఘటనపై రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు వెల్లువెత్తుతున్నాయి ఈ నేపథ్యంలో ఎల్కతుర్తి మండల బీజేపీ అధ్యక్షుడు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో చట్టవ్యవస్థ కూలిపోయింది నేరస్తులు ధైర్యంగా తుపాకీలు ఊపు తున్నారంటే అది ప్రభుత్వ వైఫల్యం గోశాల నిర్వాహకుడు సోనూ సింగ్‌పై దాడి హీనకృత చర్య మేము ఎమ్ఐఎమ్ గుండాలకు దీటుగా సమాధానం ఇస్తాం బీజేపీ వెనక్కి తగ్గదు దేశద్రోహులకు దుర్మార్గులకు గట్టి బుద్ధి చెప్పే శక్తి ఒక్క బీజేపీకే ఉంది అని ఘాటుగా వ్యాఖ్యానించారు రాష్ట్రంలో గన్ కల్చర్ పెరుగుతోంది మతపరమైన ద్వేషం పేరుతో శాంతి భద్రతలను భ్రష్టు పట్టించే కుట్రలు సాగుతున్నాయి బీజేపీ వీటిని మౌనంగా చూస్తూ ఉండదు సోనూ సింగ్‌పై దాడి చేసిన వారిని వెంటనే పట్టుకుని కఠిన శిక్షలు విధించేల ప్రభుత్వం కృషి చేయాలి ప్రజల రక్షణ ప్రభుత్వ ధర్మం కానీ ఆ బాధ్యత నిర్వర్తించడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారు అని విమర్శించారు ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు యువ మోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు శ్రీకాంత్ యాదవ్ చివరగా మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడడం దౌర్జన్యాలను ఎదుర్కోవడం బీజేపీ కర్తవ్యం సోనూ సింగ్‌పై దాడి అంటే గోమాత గోశాలపై దాడి చేసినట్టే ఆ హింసా శక్తులకు బీజేపీ భయపడేది కాదు అని ప్రతి బీజేపీ కార్యకర్త దేశభక్తితో నిండిన సింహం అని హెచ్చరించారు

# ఫారెస్ట్ అధికారి బాబా వేధింపులు భరించలేక పురుగు మందు తాగిన గిరిజన రైతు

- బాబా పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి కే. చంద్రశేఖర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ఫారెస్ట్ అధికారి బాబా వేధింపులు భరించలేక పురుగుల మందు తాగిన కాత్రాజ్ సుభాష్ ను పరమర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు. ఈ సందర్భంగా వారు సుభాష్ ఆయన కుటుంబ సభ్యుల తో మాట్లాడి దీనికి బాధ్యుడైన ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకునేంతవరకు మీ కుటుంబానికి అండగా ఉంటామని చెప్పడం జరిగింది. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులుగా ఉన్నటువంటి బాబా కాత్రోత్ సుభాష్ రాజంపేట మండలం జోగ్రం గుట్ట తండాకు చెందిన గిరిజన రైతులను గత కొంతకాలంగా డబ్బుల కోసం వేధిస్తున్నాడని ఆయనకు అనుకూలంగా లేకపోవడంతో పలుమార్లు తప్పుడు కేసులు పెట్టించి జైలుకు వెళ్లి వచ్చినప్పటికీ కోర్ట్ ఆర్డర్లు ఉన్నప్పటికీ మీ కొట్టు తో మాకు సంబంధం లేదని పాత కేసులు ఉన్నాయని ఇసుక ట్రాక్టర్ ఇస్తావా డబ్బులు ఇస్తావని బెదిరించిన ఇవ్వకపోవడంతో దీనిపైన ఏమీ అవగాహన లేని రాజంపేట ఎస్సై పోలీసులతో చేరుకొని ఓ స్మగ్లర్ రౌడీ షీట్లను ట్రీట్ చేసినట్టు ఇంటి చుట్టూ తిరుగుతూ గల్ల పట్టి తీసుకొచ్చి అందరి ముందు అవమానకరంగా ప్రవర్తించి చస్తే చావు మాకేం లేని బెదిరించడం జరిగింది భరించలేని కాటోచుభాష్ వెంటనే పురుగుల మందు తాగి పడిపోయినప్పటికీ ఈ ప్రాణం పోతే మాకేంది నువ్వు కావాలి ట్రాక్టర్ కావాలి అని వేధించి మూర?ంగా ప్రవర్తించిన ఇతనిపై ఈ జిల్లా ఎస్పీ సుమోటో కేసు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తుంది ఫారెస్ట్ అధికారులకు గతంలో ప్రజా సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అనేకసార్లు ఇతని ప్రవర్తన గురించి విన్నవించినప్పటికీ అధికారులు అవి పెడచెవులో పెట్టి ఈరోజు అమాయక గిరిజన రైతు ప్రాణం మీదికి తీసుకువచ్చా అతడికి ఏమి జరిగినా ఫారెస్ట్ అధికారి బాబా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాం దీనిపై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ఇదే బాబా అడవి సంపదను అమ్ముకుంటున్నాడని ఇంతకుముందు మహిళలను బూతులు మాట్లాడి రావే పోవే పక్కలోకి రమ్మన్నారని గిరిజన మహిళలు బహిరంగంగానే ఆరోపణలు చేశారు చట్టం అని చెప్పుకున్న తిరిగే అధికారులు ఈయనపై చర్యలు తీసుకోవాలని ఈ సమస్యపై జిల్లా వ్యాప్త ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి కొత్త నరసింహులు రైతు సంఘం నాయకులు మోహన్, రజనీకాంత్, భాను, దశరథ్, కాత్రో రవి, కాత్రోతి జయరాం పాల్గొన్నారు.



# ఆటో డ్రైవర్ కి అండగా నిలిచిన టీపీసీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త ఆటో డ్రైవర్ (లడ్డు)కు టీ పీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు అండగా నిలిచారు. ఇటీవలే పొందుర్తి దగ్గరలో ఆటో యాక్సిడెంట్ కావడం వల్ల వారి కుటుంబ సభ్యుల చికిత్స పొందుతున్నారు కావున ఆర్థిక పరిస్థితి బాగాలేనందున లడ్డు కుటుంబంకు రూ.12,000 ఆర్థిక సాయం అందించారు. గతంలో కూడా వారి అమ్మ ఆరోగ్యం బాలేదన్న ఆర్థిక సాయం అందించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ రావు, పండు శ్రీకాంత్ కిరణ్ తదితరులు ఉన్నారు.



# 15 రోజులలో దరఖాస్తులను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
తిరస్కరిస్తే కారణాలతో రిపోర్ట్ ఉండాలి -విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు
-రెవెన్యూ అధికారులతో సమీక్షించిన కలెక్టర్

ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి

అక్టోబర్ -23:

పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, కల్లూరు డివిజన్ సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, సాదా బైనామా, భూ భారతి, సెక్షన్ 22 ఏ1, భూ సేకరణ, ప్రభుత్వ భూముల సంరక్షణ, మీసేవ సర్టిఫికెట్లు, కళ్యాణ్ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తుల వంటి వివిధ అంశాలపై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ పని తీరు ఆధారంగా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని, రోజు వారి వ్యవహారాలలో పౌరులతో నేరుగా మనకు సంబంధాలు ఉంటాయని అన్నారు. జిల్లాలో రెవెన్యూ శాఖ పనితీరు సంతృప్తికరంగా లేదని, సిబ్బంది పనితీరు చాలా వరకు ఇంప్రూవ్ కావాల్సి ఉన్నదని, రాబోయే 15 రోజులలో స్పష్టమైన మార్పు కనిపించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రెవెన్యూ సదస్సుల ద్వారా ఖమ్మం డివిజన్ పరిధిలో సాదా బైనామా మినహాయించి వచ్చిన దరఖాస్తులు 4 నెలలు గడిచిన తర్వాత కూడా ఖమ్మం డివిజన్, కల్లూరు డివిజన్ పరిధిలో ఇంకనూ పెండింగ్ ఉండటానికి గల కారణాలను కలెక్టర్ మండలాల వారీగా ఆరా తీశారు. జిల్లాలో ఆమోదించిన దరఖాస్తులలో కొన్ని దరఖాస్తులు మాత్రమే భూ భారతిలో అప్ డేట్ కావడం పట్ల కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ సదస్సుల తర్వాత రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది విధుల పట్ల తీవ్ర అలసత్వంగా వ్యవహరిస్తున్నారని, పని చేయడం ఇష్టం లేని పక్షంలో సెలవుపై వెళ్లాలని, అనవసరంగా ప్రజలను ఎదురు చూసేలా చేయవద్దని కలెక్టర్ తెలిపారు. అటవీ - రెవెన్యూ శాఖ వివాదాస్పద భూములకు సంబంధించిన దరఖాస్తులను ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చి సర్వే చేయించి సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి మండలంలో తిరస్కరించిన దరఖాస్తులు, దానికి గల కారణాలను తెలియజేస్తూ రిపోర్ట్ అందించాలని కలెక్టర్ తహసిల్దార్ లను ఆదేశించారు. ర్యాండెంగా తిరస్కరించిన దరఖాస్తులను క్రాస్ చెక్ చేయడం జరుగుతుందని, అనవసరంగా రెవెన్యూ సదస్సు దరఖాస్తులు తిరస్కరించినట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నూతన అసైన్మెంట్ కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హత ఉన్న వారిని ఎంపిక చేసి అసైన్మెంట్ కమిటీకి పంపాలని అన్నారు. పెండింగ్ ఉన్న రెవెన్యూ సదస్సు దరఖాస్తులను 15 రోజులలో పరిష్కరించడంతో పాటు ఆమోదించిన దరఖాస్తుల వివరాలను పూర్తి స్థాయిలో భూ భారతి పోర్టల్ లో 100 శాతం అప్ డేట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సాదాబైనామా దరఖాస్తులకు 100 శాతం



నోటీస్ జనరేట్ చేయాలని, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం సాదా బైనమా దరఖాస్తులను ఎటువంటి తప్పిదాలు లేకుండా క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. సాదా బైనమా దరఖాస్తులలో ఏదైనా అక్రమాలకు పాల్పడినట్లు తెలిస్తే కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలంలో తహసిల్దార్ కార్యాలయం పరిధిలో ఏ సిబ్బంది కూడా తప్పు చేయకుండా చూసుకోవాల్సిన బాధ్యత తహసిల్దార్ పై ఉంటుందని కలెక్టర్ తెలిపారు. తహసిల్దార్, ఆర్డీవో స్థాయిలో పెండింగ్ ఉన్న భూ భారతి దరఖాస్తులను 15 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం ప్యాకేజీ 13 పనులు పూర్తి కావడం చాలా కీలకమని, దీనికి సంబంధించి పెండింగ్ భూసేకరణ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలని, రైతులతో సానుకూలంగా చర్చించి వారికి మెరుగైన పరిహారం అందించి భూ సేకరణ జరిగేలా చూడాలని అన్నారు. ఇరిగేషన్ పనులకు సంబంధించి అవసరమైన భూ సర్వే పనులు సకాలంలో పూర్తయ్యేలా చూడాలని అన్నారు. భూ సర్వే పనులు పెండింగ్ ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. తహసిల్దార్ సంబంధిత మండల సర్వేయర్ తో సమన్వయం చేసుకోవాలని అన్నారు. 15 రోజులలో పెండింగ్ సర్వే పనులు పూర్తి కావాలని అన్నారు. మీ సేవా సర్టిఫికెట్ లను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు సకాలంలో జారీ చేయాలని, ప్రజలు తమ జనన, ఆదాయ, కుల ధృవీకరణ, నివాస, డెత్ ఇతర మీ సేవా సర్టిఫికెట్ కోసం తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రావద్దని, ప్రతిరోజు మీ సేవా దరఖాస్తులను పరిశీలిస్తూ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, మైనారిటీ శాఖల వద్ద అందుబాటులో ఉన్న బడ్జెట్ ఆధారంగా కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ దరఖాస్తులను డిస్పోజ్ చేయాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ ఖమ్మం డివిజన్ పరిధిలో బడ్జెట్ ఉన్నప్పటికీ దరఖాస్తులు పెండింగ్ లో ఉండడానికి గల కారణాలను కలెక్టర్ ఆరా తీశారు. కల్లూరు డివిజన్ పరిధిలో బడ్జెట్ తక్కువగా వస్తుందని, దీనిపై ప్రభుత్వానికి నివేదిక అందించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయం పరిధిలో పెండింగ్ ఉన్న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను స్థానిక ఎమ్మెల్యేల సమయం తీసుకుని త్వరగా పంపిణీ చేయాలని అన్నారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ తహసిల్దార్ తమ మండల పరిధిలో ఉన్న రిజిస్ట్రేషన్ ప్రోహిబిటెడ్ భూముల జాబితా వివరాలను సెక్షన్ 22 ఏ1 క్రింద నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడి శ్రీనివాసులు, ఖమ్మం రెవెన్యూ డివిజన్ అధికారి నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి మహా క్షేత్ర, ఆలయ పునర్నిర్మాణ కమిటీ

- ప్రమాణ స్వీకార మహోత్సవం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి:

నీలగిరి వార్త:

శ్రీ శ్రీ శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి (స్వయంభు లింగ) మహా క్షేత్ర, ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్. కామారెడ్డి నియోజకవర్గం బిక్నూర్ మండల కేంద్రంలోని శ్రీ సిద్ధ రామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ నూతన చైర్మన్ పాలకవర్గ సభ్యులతో షబ్బీర్అలీ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయించారు. సిద్ధరామేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణ కమిటీ చైర్మన్ గా, తాటిపాముల లింబాద్రి, వైస్ చైర్మన్ గా అందే దయాకర్ రెడ్డి, డైరెక్టర్లుగా, సింగారపు నర్సమ్మ, నీలా అంజయ్య, అనుగు అమృత, సామ సంతోష్ రెడ్డి, పెంజర్ల ఈశ్వర్ రెడ్డి, ముత్తన్న ఓల్ల కిష్టయ్య, నాగర్తి రమేష్ రెడ్డి, గుడిసె నారాయణ, లింగి భాగయ్య, మోకాళ్ళ బాపురెడ్డి, చీకోటి ప్రభాకర్, అక్కు కార్తీక్. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, భిక్కనూరు సిద్ధ రామేశ్వర ఆలయం చాలా పురాతన మైనది మరియు మహిమలు గల దేవాలయం. సిద్ధ రామేశ్వర ఆలయం ద్వారానే బిక్కనూరు గ్రామానికి దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఈ ఆలయం నా నియోజకవర్గంలో ఉండడం నా అదృష్టం. నాకు ఆలయ అభివృద్ధి చేసే అవకాశం కల్పించిన సిద్ధ రామేశ్వరుడు. ఆలయ కమిటీ సభ్యులు నిజాయితీగా స్వామి వారి ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని మీకు ఈ అవకాశం దొరకడం చాలా గొప్ప విషయమని సిద్ధ రామేశ్వరుని కరుణతోనే మీకు ఈ పదవులు వచ్చాయని దాన్ని గుడి అభివృద్ధితో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కోరికలు కోరు కున్న వారికి కోరికలు నెరవేరుతాయని. ఆలయ దర్శనం చేసుకుంటే మనసు ఎంతో ప్రశాంతంగా ఉంటుందని అన్నా రు.ఆలయ అభివృద్ధికి నా వంతు శాయశక్తుల కృషి చేస్తాను అన్నారు.సురేష్ కుమార్ షట్కర్ మాట్లాడుతూ, నూత నంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. సిద్ధ రామేశ్వర ఆలయ పునర్నిర్మాణ కమిటీ ప్రమాణ స్వీకార ఉత్సవంలో పాల్గొని స్వామివారి దర్శించు కోవడం చాలా ఆనందంగా ఉంది.షబ్బీర్ అలీ ముస్లిం అయినా ఆలయాల అభివృ ద్ధిలో ముందు వరుసలో ఉంటారు. సిద్ధ రామేశ్వరాలయం చాలా పురాతనమైనది మరియు మహిమలు గల ఈ ఆలయ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తా. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు





కైలాస్ శ్రీనివాసరావు,గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, పీసీసీ జనరల్ సెక్రెటరీ ఇంద్రకరణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు మహమ్మద్ ఇలియాస్, ఎడ్ల రాజిరెడ్డి, భీమ్ రెడ్డి, గూడెం శ్రీనివాస్ రెడ్డి, అనంతరెడ్డి, సుతారి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మిరాజాగౌడ్ ,జనగామ రాజు, బల్యాలసుదర్శన్, గోనె శ్రీనివాస్, దేవరాజ్ గౌడ్, ఇంద్రసేనారెడ్డి, లింగారెడ్డి, ఐరెని సందీప్, గంపప్రసాద్, నరసింహా రెడ్డి, అంతంపల్లి సుధాకర్ రెడ్డి గుడుగుల శ్రీనివాస్,మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నీలగిరివార్త

## సంపాదకీయం

# డబుల్ ఇంజిన్‌తో పెరిగిన కాలుష్యం

దీపావళితో దేశరాజధాని ఢిల్లీ కాలుష్యం మరోమారో చర్చకు వస్తుంది. నిజానికి కాలుష్యానికి మూలం కనుక్కొని పనిచేయాలన్న పట్టుదల ప్రభుత్వంలో లేదు. ఆప్ ఉన్నప్పుడు, ఇప్పుడు బిజెపి అధికారంలోకి వచ్చినా పరిస్థితి మారడం లేదు. డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చినా ఢిల్లీ కాలుష్యంపై కదలిక లేదు. ఇంత కాలం ఆప్‌ను తిట్టి పోసిన బిజెపి ఏం చేయబోతున్నదో చెప్పడం లేదు. అసలు కాలుష్యం ఎక్కడి నుంచి ఎలా వస్తున్నదన్న దానిపై అధ్యయనాలు ఉన్నాయి. యమునా కాలుష్యం కూడా ఉంది. వరదలు వస్తే ఢిల్లీని ముంచెతుతున్నాయి. ఇవి మానవ తప్పిదాల వల్ల జరుగుతున్న అనర్థాలు. వీటిని కఠిన నిర్ణయాలతో అరికట్టవచ్చు. కానీ రాజకీయాల కారణంగా పనులు చేయడం లేదు. బిజెపి చిత్తశుద్దిని చాటుకుని ఢిల్లీ ఔన్నత్యాన్ని నిలబెట్టాలి. ప్రధానంగా కాలుష్యం నిలువరించడంతో పాటు, యమునా కాలుష్యాన్ని కూడా నిలువరించాలి. అలాగే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రంగా మారింది. ఢిల్లీకి వలసలు పెరగడమే ఇందుకు కారణం. ఈ సమస్యలపై డబుల్ ఇంజన్ సర్కార్ గట్టిగా కృషిచేయకపోతే ప్రజలు ఇకముందు బిజెపిని నమ్మరు. పలుమార్లు సుప్రీంకోర్టు హెచ్చరికలు చేసినా పట్టించుకోవడం లేదు. ఇది దారుణం కాక మరోటి కాదు. పంజాబ్, హర్యానాల్లో పంటలను తగులబెట్టే ప్రక్రియను సత్వరం నిలుపుదల చేయాలి. దీపావళి పటాకుల మోత తరవాత దేశ రాజధాని నగరం ఢిల్లీలో వాయు కాలుష్యం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరడం తీవ్ర ఆందోళనకరంగా ఉంది. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పండగపూట టపాసులు కాల్చనీయకుండా ఆప్ ప్రభుత్వం హిందువులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందంటూ ఆరోపించిన బిజెపి నేతలు, అధికారంలోకి వచ్చిన తరువాత కూడా అదే విధంగా వ్యవహరించారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దీపావళిని దీపాలతో సరిపెడితే ఎలా అని బాహాటంగానే ప్రశ్నించారు. కేంద్రంతో పాటు, ఢిల్లీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన ఈ వైఖరితో గ్రీన్‌క్రాకర్స్ అమ్మకాలకు సుప్రీంకోర్టు అనుమతిని ఇచ్చింది. గత ఏడాది ఆప్ ప్రభుత్వం దీపావళికి కొద్దిరోజుల ముందు అన్ని రకాల బాణాసంచా విక్రయాల పై నిషేధం విధించినా, ఆ నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరిగిదంటూ సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వాతావరణాన్ని కలుషితం చేయమని ఏ మతమూ చెప్పదని, ప్రాథమిక హక్కు అయిన ఆరోగ్యాన్ని ఎటువంటి పరిస్థితుల్లోనూ ప్రభుత్వాలు కాపాడి తీరాలని అప్పట్లో స్పష్టం చేసిన అత్యున్నత న్యాయస్థానం తాజాగా దానినుండి వైదొలగడం గమనార్హం. సుప్రీంకోర్టు గ్రీన్ క్రాకర్స్‌కే అనుమతి ఇచ్చినప్పటికీ ఆ పేరుతో అన్ని రకాల బాణాసంచా ఢిల్లీ నగరంలోకి ప్రవేశించింది. నిజానికి, దీపావళికి ముందే ఈ ఏడాది దేశ రాజధానిలో వాయు కాలుష్యం తీవ్రంగా నమోదైంది. అయినా, అత్యున్నత న్యాయస్థానం ముందు జరిగిన విచారణలో ఢిల్లీలోని బిజెపి ప్రభుత్వంతో పాటు, కేంద్ర ప్రభుత్వం కూడా ఢిల్లీలో టపాసుల అమ్మకాల మీద నిషేధాన్ని ఎత్తివేయించేందుకు శక్తివంచన లేకుండా పాటుపడ్డాయి. కొన్ని పరిమిత గంటల్లోనే బాణాసంచా కాల్చడానికి అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన అనుమతి సైతం ఆచరణలో అమలు కాలేదు. ఇప్పుడు పరిస్థితులు చేయిదాటే ప్రమాదం కనపడుతుండటంతో సాక్షాత్తు ఢిల్లీ పర్యావరణ శాఖ మంత్రి మంజిందర్ సింగ్ సిర్సాతో పాటు ప్రభుత్వంలోని మరికొందరు పంజాబ్ రైతులను గడ్డి తగలపెట్టేలా ఆప్ నేతలు ఒత్తిడి చేశారని, దాని ఫలితంగానే ఢిల్లీలో ఈ పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. ఇది పూర్తిగా బాధ్యతారహిత ప్రకటనగానే చూడాలి. ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన అత్యంత సున్నితమైన అంశాలను కూడా ఇలా వాడుకోవడం దారుణం. ఢిల్లీ ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా శాశ్వత ప్రాతిపదికన సమగ్ర చర్యలు చేపట్టాలి. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయాలి. కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. లేని పక్షంలో దేశ రాజధాని ఢిల్లీ కాలుష్య రాజధానిగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ఇకపోతే కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి విడుదల చేసిన నివేదిక ప్రకారం కాలుష్య కారక సూక్ష్మ కణాల స్థాయి పిఎం 2.5 గడిచిన ఐదేళ్ల కాలంలోనే అత్యధికంగా నమోదైంది. దీపావళి తరువాత 24 గంటల్లో సగటు పిఎం2.5 సాంద్రత ఒక క్యూబిక్ మీటర్‌కు 488 మైక్రో గ్రాములకు చేరింది. ఇది ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశించిన భద్రతా పరిమితికి దాదాపు 60 రెట్లు అధికం కావడం గమనార్హం. దీంతో ఢిల్లీ నగరమంతా ఒక రకమైన భయానక వాతావరణం నెలకొంది. విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. అనేక ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు మూతపడగా అత్యవసర మైన పనులుంటేనే ఇళ్ల నుండి బయటకు రావాలని ఢిల్లీ ప్రభుత్వం ప్రకటించడంతో పరిస్థితి తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. అనివార్య పరిస్థితుల్లో జాతీయ రాజధాని పరిధిలోని ఢిల్లీ నగరమంతా గ్రేడెడ్ రెస్పాన్స్ యాక్షన్ ప్లాన్ నిబంధనలను అమలులోకి తీసుకువచ్చి సెంట్రల్ ఎయిర్ క్వాలిటీ మేనేజ్‌మెంట్ రంగంలోకి దింపాల్సి వచ్చింది. అదే సమయంలో పెద్ద సంఖ్యలో ఢిల్లీ ప్రజానీకం శ్వాసకోస సమస్యలతో ఆసుపత్రుల ముందు బారులు తీరుతున్నారు. వీరిలో వృద్దులు, పసిపిల్లలు ఎక్కువగా ఉన్నారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. సిపిసిబి తాజాగా చేసిన విశ్లేషణ ప్రకారం దీపావళి తరువాత సగటు పిఎం2.5 స్థాయి ప్రతి ఏడాది పెరుగుతూనే ఉంది. అయితే, గత ఐదేళ్ళ కాలంలో ఈ స్థాయిలో పెరుగుదల లేదు.

# క్రీడాకారుడి మృతి తీరని లోటు జిఎం రాధకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి:**

మంచిర్యాల జిల్లా మందమర్రి సింగరేణి పాఠశాల మైదానంలో వర్క్ పీపుల్ స్పోర్ట్స్ మరియు గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 61 వ వార్షిక క్రీడాల్లో ఔట్ డోర్ ఫుట్బాల్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం ఎన్.రాధాకృష్ణ, పి.ఎం శ్యామ్ సుందర్, ఎస్.ఈ రాములు నాయక్, బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, సెంట్రల్ కమిటీ మెంబర్ సివి రమణలు హాజరైయ్యారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన సీనియర్ కోల్ ఇండియా ఫుట్బాల్ ప్లేయర్ మంజిత్ మృతి తీరని లోటు అంటూ క్రీడాకారులతో కలిసి జిఎం రాధకృష్ణ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాధకృష్ణ మాట్లాడుతు సింగరేణి సంస్థ సి %ఽ% ఎం.డి ఎన్. బలరాం ఆదేశాలతో సింగరేణి ఉద్యోగులకు ప్రతి ఏటా క్రీడలను నిర్వహించడం జరుగుతుందని అన్నారు. పోటీలలో పాల్గొన్న క్రీడాకారులు కళాకారులు కోల్ ఇండియా స్థాయిలో ప్రతి సంవత్సరం ఎన్నో బహుమతులు సాధించి సింగరేణికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వస్తున్నారని అన్నారు. సీనియర్ క్రీడాకారులు సంస్థలు పనిచేస్తున్న యువ ఉద్యోగులను క్రీడల వైపు ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. క్రీడలు మానసిక ఉల్లాసానికే కాక శరీర దృఢత్వానికి తోడ్పడతాయని, ఉద్యోగి ఆరోగ్యంగా ఉన్నప్పుడే సంస్థ అభివృద్ధికి దోహదం చేసిన వారు అవుతారని అన్నారు. ఈ



వెంట్ లో కాసిపేట్ ఒకటోవ గని గ్రూప్ విన్నర్ గా, కేకే గ్రూప్ రన్నెర్స్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పి.ఓ, జి యం ఆఫీస్ క్రీడల గౌరవ కార్యదర్శి ఎం.కార్తీక్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ శివకృష్ణ , శాఖ శ్రీను ఇతర క్రీడాకారులు పాల్గొన్నారు.

# పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మెన్ లను కలిసిన

### కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

### హరిత కాకతీయ హొటల్ లో పుష్పగుచ్ఛం అందజేత.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

నగర పర్యటనకు విచ్చేసిన పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మెన్ లు విశ్వజిత్ ఖన్నా, అరవింద్ కుమార్ లను వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద గురువారం హనుమకొండలోని హరిత కాకతీయ హొటల్లో మర్యాదపూర్వకం గా కలిసి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు.





# మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజోన్న డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది ఇచట ప్రజా ప్రతినిధులు అధికారులు కాంగ్రెస్ ప్రజాప్రతిని కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# విద్యార్థిని పట్ల కిచక ఉపాధ్యాయుడి అసభ్య ప్రవర్తన

### - పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

**తాండూరు,అక్టోబర్ 23 నీలగిరివార్త:**

పాఠాలు చెప్పాల్సిన ఉపాద్యాయుడు కిచక పనులకు ఒడిగాట్టాడు. విద్యార్థి కుటుంబ సభ్యులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న సైన్స్ టీచర్ రాఘవేందర్ రెడ్డి ఓ విద్యార్థిని పట్ల అసభ్య గా ప్రవర్తించారు. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో కిచక ఉపాధ్యాయున్ని నిలదీసి దేహా శుద్ధి చేసి గురువారం కరణ్ కోట్ పోలీసులకు అప్పగించారు. వచ్చిన పిర్యాదు మేరకు సైన్స్ టీచర్ రాఘవేందర్ రెడ్డిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ విట్టల్ రెడ్డి తెలిపారు.



# గో రక్షక్ ప్రశాంత్ పై దాడిని ఖండించిన

### బిజెపి హన్మకొండ అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

గురువారంహనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద, జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో లిగో రక్షణ కోసం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు గారు సహా 750 మంది కార్యకర్తల అరెస్టులపై నిరసన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ కి గో రక్షణ మరియు గోమాంస నిషేధ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించబడిందిజిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి మాట్లాడుతూ నిన్న రాత్రి ఘట్‌కేసర్ వద్ద అక్రమ పశువుల రవాణాను అడ్డుకునే ప్రయత్నంలో గో రక్షకుడు ప్రశాంత్ పై ఎం.ఐ.ఎం. గూండాలు కాల్పులు జరిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాము.హనుమకొండ జిల్లాలోని బొక్కలగడ్డ, ఔటర్ రింగ్ రోడ్ ప్రాంతాలలో గోమాంస రవాణా మరియు వధ జరుగుతున్నట్లు సమాచారం అందింది. అందువల్ల జిల్లాలో గో రక్షణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని కలెక్టర్ గారిని కోరాము.భారత రాజ్యాంగంలోని 48వ ఆర్టికల్ ప్రకారం %-% “రాష్ట్రం వ్యవసాయం పశుసంవర్ధకాన్ని ఆధునిక శాస్త్రీయ పద్ధతులలో ఏర్పాటు చేయుటకై కృషి చేయాలి. ముఖ్యంగా ఆవులు, దూడలు, ఎద్దులు మొదలైన పశువుల వధను నిరోధించుటకు చర్యలు తీసుకోవాలి. అని స్పష్టంగా పేర్కొనబడింది.రాబోయే రోజుల్లో ఇటువంటి అక్రమ చర్యలు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగనివ్వమని మేము హామీ ఇస్తున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు దొంతి దేవేందర్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జా సత్యనారాయణ , ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు సాంద్ర మధు , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్ , ఇతర జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# గోరక్షకులపై దాడి చేసిన నిందితులను వెంటనే శిక్షించాలని కలెక్టర్కు వినతి పత్రం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర రాజధానిలో గోరక్షకులపై దాడి చెందిన నిధితులను వెంటనే అరెస్ట్ చేసి శిక్షించాలనీ డిమాండ్ చేస్తూ బీజేపీ కామారెడ్డి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని పోచారంలో గోవులను తరలిస్తున్న ఎంఐఎం నాయకులను అడ్డుకున్నందుకు సోను సింగ్ (ప్రశాంత్) పై తుపాకీతో కాల్పులు జరపడం జరిగిందనీ, ఈ కాల్పులలో తీవ్రంగా గాయపడ్డ సోను (ప్రశాంత్) ప్రస్తుతం సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనీ అన్నారు. ఇలాంటి మతవాద దాడులు రాష్ట్రంలో చట్టవ్యవస్థ పూర్తిగా కూలిపోయిందని నిరూపిస్తున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుండీ తెలంగాణ రాష్ట్రంలో ఎం.ఐ.ఎం మతోన్మాద మూకల స్వైర విహారం విపరీతంగా పెరిగిపోయిందనీ, ఎం.ఐ.ఎం నాయకుల రాక్షసత్వానికి బీ.ఆర్.ఎస్ పార్టీ మౌనంగా ఉండి మద్దతు తెలిపితే, కాంగ్రెస్ పార్టీ వెన్నుతట్టి ప్రోత్సహిస్తుందనీ అన్నారు. అమాయక ప్రజలపై, అధికార యంత్రంగం పై, చివరికి రక్షణ కల్పించే పోలీసుల గుండెల్లో ఎం.ఐ.ఎం గూండాలు కోరలు దింపుతున్నా.. చోద్యం చూస్తున్న చేవలేని కాంగ్రెస్ పార్టీ చేతకానితనాన్ని ఎండగడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఎన్.రాంచందర్ రావు నేతృత్వంలో కాంగ్రెస్ – ఎంఐఎం రజాకార్ పాలనకు వ్యతిరేకంగా నిరసన చేపడితే, గోరక్షకులపై తుపాకీలతో దాడిచేసిన ఎం.ఐ.ఎం నాయకులను, పోలీసులపై దాడి చేసిన ఎం.ఐ.ఎం కార్యకర్తలను అరెస్టు చేసే దమ్ములేని కాంగ్రెస్ ప్రభుత్వం నిరసన చేపట్టిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ని, బిజెపి నాయకులను అక్రమంగా అరెస్టు చేయటం సిగ్గు చేటు అని అన్నారు. ప్రభుత్వం వెంటనే దోషులను అరెస్ట్ చేసి, కఠిన శిక్ష విధించాలని బీజేపీ డిమాండ్ చేస్తుందని, హిందువుల భద్రతకు హామీ ఇవ్వలేని పక్షంలో, ఆ ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కును కోల్పోతుందనీ అన్నారు.



# విదేశాల పర్యటన ముగించుకొని వచ్చిన

- అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు - శుభాకాంక్షలు తెలిపిన

- నవాబుపేట్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య

నీలగిరి వార్త ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విదేశీ పర్యటన పై వెళ్లి తిరిగి స్వదేశానికి వచ్చిన శుభ సందర్భంగా నవపేట్ మండల నాయకులు అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య. కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి తో పాటు ఇతర నాయకులు శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ వర్కింగ్ ప్రెసిడెంట్ సామా వెంకట్ రెడ్డి, మేనేపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, అశోక్ ముదిరాజ్, దాదాపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇగ్బాల్, నర్సింలు, రాజు, పాటు ఇతర నాయకులు శు భాకాంక్షలు తెలియజేశారు.



# సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ, మరింత భద్రత

బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 – జీడిమెట్ల డివిజన్ దండమూడి ఎంక్లేవ్ లో సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాల నియంత్రణ, మరింత భద్రతమని, అందరూ ఐక్యంగా ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, సంక్షేమ సంఘం అధ్యక్షులు కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్, కోశాధికారి పుప్పాల నాగరాజు, సభ్యులు ఇంద్రా రెడ్డి, సురేష్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ కి శుభాకాంక్షలు తెలిపిన సునీల్ చౌదరి బృందం

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

ఈరోజు 132– జీడిమెట్ల డివిజన్ కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద షాపూర్ నగర్ కు చెందిన సునీల్ చౌదరి బృందం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి దీపావళి శుభాకాంక్షలతో పాటుగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు సునీల్ చౌదరి, ప్రేమ్ కుమార్, సంతోష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.



# మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ కి పలు ఆహ్వానాలను అందజేసిన నియోజకవర్గం ప్రజలు

నీలగిరి వార్త ప్రతినిధి ( టి. రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద గురువారం నియోజకవర్గం ప్రజలు, పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానాలను అందజేయడం జరిగింది..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ సానుకూలంగా స్పందించి ఆహ్వానాలను స్వీకరించారు..ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బొడ్డు వెంకటేశ్వరరావు, దుర్గారావు, టిపిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, బొడ్డు రవి, లింగం యాదవ్, బాలరాజ్, మోతే శ్రీనివాస్ యాదవ్, కూన రాఘవేంద్ర గౌడ్, సునీల్ చౌదరి, నాయుడు, రంగా, ఎల్లేష్, మూర్తి, కోటేశ్వరరావు, సురేష్, ప్రసాద్, యాదవ రావు తదితరులు పాల్గొన్నారు



# దేశానికే తలమానికమైన హెచ్ఎంటీ పరిశ్రమ నేడు దీనస్థితిలో...

- హెచ్ఎంటీ భూకబ్జాలపై చర్యలు....- మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు
- దేశానికే తలమానికమైన పరిశ్రమ నేడు -దీనస్థితిలో ఉందని వ్యాఖ్య- దేశవ్యాప్తంగా ఉన్న అన్ని శాఖల్లో ఆదే పరిస్థితి
- త్వరలోనే పునరుద్ధరనకు కృషి చేస్తామని హామీ- హెచ్ఎంటీ భూకబ్జాలపై కూడా చర్యలు తీసుకుంటామని వెల్లడి

నీలగిరి వార్త ప్రతినిధి

( టి.రమేష్ )కుత్బుల్లాపూర్:

దేశానికే తలమానికమైన హెచ్ఎంటీ పరిశ్రమ నేడు దీనస్థితిలో ఉండడం చాలా బాధాకరం అని మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని చింతల్ లోని హెచ్ఎంటీ పరిశ్రమను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సందర్శించారు.(హిందూస్థాన్ మెషిన్ టూల్స్) పరిశ్రమ దేశానికే తలమానికం అని, ప్రస్తుతం హెచ్ఎంటీ దీనస్థితిలో ఉందని, పరిశ్రమకు పూర్వ వైభవం తెచ్చేందుకు సాయశక్తులా కృషి చేస్తామని హెచ్ఎంటి తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ పాట్రన్, మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు అన్నారు. కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్ డీ. కుమారస్వామితో సమస్యలపై చర్చించి పరిశ్రమ పూర్వ పూర్వ వైభవం తెచ్చేందుకు ముందుకెళ్తామని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ లోని హెచ్ఎంటీ పరిశ్రమను ఆయన గురువారం సందర్శించారు.బెంగుళూరులో 1953వ సంవత్సరంలో స్థాపించినప్పటి నుంచి అత్యుత్తమ ఉత్పత్తుల తయారీతో వెలుగొంది, దేశ వ్యాప్తంగా ఆరు శాఖలకు విస్తరించి ఎంతో మందికి ఉపాధి కల్పించిందని ఆయన కొనియాడారు. ఆటువంటి పరిశ్రమ ప్రస్తుతం నిస్తేజంగా మారి మూతపడే స్థితి చేరిందని, అందులో పని చేసే కార్మికులు, వారి కుటుంబాలు కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని హెచ్ఎంటీ శాఖల్లో ఊహించిన స్థాయిలో ఉత్పత్తి లేక దీనస్థితి రాజ్యమేలుతుందన్నారు. పరిశ్రమలో పని చేసే కొందరు ఉద్యోగులు, సిబ్బంది దీనస్థితిలో ఉన్న హెచ్ఎంటీని వృద్ధిలోకి తీసుకు రావడానికి సమస్యల పరిష్కార మార్గాలను అన్వేషిస్తూ ఇప్పటికీ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. హెచ్ఎంటీ పరిశ్రమను పునర్ వ్యవస్థీకరణ కోసం అధికారుల నుంచి నివేదికలు తీసుకొని క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తున్నామని, దానికి కొంత సమయం కావాలన్నారు. ప్రస్తుతం మనగడలో ఉన్న



ఇతర కేంద్ర ప్రభుత్వారంగా పరిశ్రమలతో గానీ, అంతర్జాతీయ స్థాయి పరిశ్రమలతో గాని హెచ్ఎంటి పరిశ్రమను అను సంధానం చేసే విధంగా సమాలోచనలు జరుపుతున్నామని ఆయన తెలిపారు.హెచ్ఎంటీ భూకబ్జాలపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా వాటి పరిరక్షణ కోసం చర్చించామని, రక్షణ సిబ్బందికి సూచనలు హెచ్ఎంటీ భూకబ్జాలపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా వాటి పరిరక్షణ కోసం చర్చించామని, రక్షణ సిబ్బందికి సూచనలు చేశామని, త్వరలోనే వాటిని కూడా సంబంధిత రెవెన్యూ, జిహెచ్ఎంసి అధికారులతో సమన్వయంతో నిర్మూలిస్తామని, కొన్ని భూవివాదాలు కోర్టు పరిధిలో ఉన్నాయన్నారు.1964 సంవత్సరంలో చింతల్లో 888 ఎకరాల్లో ప్రారంభమైన పరిశ్రమ స్థలాల్లో కొంత స్థలాన్ని ప్రభుత్వ రంగ సంస్థల కార్యాలయాలకు లీజుకు ఇచ్చారని, మిగిలిన స్థలాన్ని ఇటీవల డిజిటల్ సర్వే కూడా అధికారులు చేశారన్నారు. దాని ప్రకారం పరిశ్రమకు సంబంధించిన స్థలాన్ని కాపాడుతా మన్నారు. అంతకుముందు పరిపాలన విభాగ నాలుగవ అంతస్తులో అధికారులు, సిబ్బందితో సమాలోచన సమావేశాన్ని ఆయన నిర్వహించారు.ఆపరిష్కృత కార్మిక సమస్యలను వెంటనే పరిష్కరిస్తాం...గత కొన్ని సంవత్సరాలుగా ఆపరిష్కృతంగా ఉన్న హెచ్ఎంటీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించి వారికి అండగా నిలుస్తానన్నారు. హెచ్ఎంటీ ఉద్యోగులకు 1992 నుంచి చెల్లించాల్సిన వివిధ రకాల బకాయిలను, ఉద్యోగులకు అందాల్సిన పీఎఫ్, ఈఎల్ నగదును వెంటనే చెల్లించేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమం లో కార్మికుల ఎన్. చంద్రశేఖర్ రెడ్డి, కె. మదన్న, జి. వివేక్, గిరిధర్, సుబ్బరాజు, మరియు బీజేపీ నాయకుల బక్క శంకర్ రెడ్డి, కేశవ్, కొండాపురం జగన్ ,నల్ల జై శంకర్ గౌడ్, పులి బలరాం, కంది శ్రీరాములు, భారత్ సింహ రెడ్డి, పత్తి సతీష్, రాజేష్ చారి, మనీష్ సరోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ తో ప్రత్యేకంగా సమావేశమైన మెతుకు ఆనంద్

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఇన్చార్జిలతో ఈరోజు సమావేశం అయిన తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ . సమావేశం తర్వాత కేసీ ఆర్ , డాక్టర్ ఆనంద్ ను ప్రత్యేకంగా ఇం టికి పిలుచుకొని పలు రాజకీయ విష యాలపై చర్చించడం జరిగింది. జూబ్లీహిల్స్ గెలవడమే గాక భవిష్యత్తులో కూడా వికారాబాద్ లోని అన్ని నియోజకవర్గాలలో గెలుస్తున్నామని ఆయన చెప్పారు. జిల్లా అధ్యక్షుడిగా బాగా పనిచేస్తున్నావని చెప్పడం జరిగింది.

# ఎల్ ఓ సి - చెక్కు అందించిన చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ భీమ్ భరత్

- చేవెళ్ల నియోజక వర్గం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి



షాబాద్ మండలం మన్మరి గ్రామానికి చెందిన శ్రీనివాస్ అనారోగ్య నిమిత్తం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కోసం తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి సహాయ నిధి కి భీమ్ భరత్ ఆధ్వర్యంలో దరఖాస్తు చేసుకోగా ఈ రోజు వారికి 5,00,000/– రూపాయల ఎల్ఓసి చెక్కును లిచేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్ లి అందజేశారు..... ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందిన పలువురు పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన ఆర్థిక సహాయం పేదల వరం అని తెలిపారు ...ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా పాల్గొన్న గ్రామ మాజీ సర్పంచ్ సత్యం తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.....


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

Room No.3, 6th Floor, Dr.B.R.Ambedkar Telangana Secretariat Hyderabad. Ph.No. 040-23450466 Fax No. 040-23459944

CHIEF MINISTER'S OFFICE

Lr. No.11386/CMRF-LOC/2025. Dated:22-10-2025

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82.

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

Ref:- 1. Letter from the SRI SRIDHAR BABU DUDDILLA , Hon'ble MINISTER FOR INFORMATION & TECHNOLOGY AND INDUSTRIES&COMMERCE,LEGISLATIVE AFFAIRS, dt:18-10-2025

@@@

The Hon'ble Chief Minister desires that the treatment of S SRINIVAS, S/O S BALAIAH, H-NO:3-66,MANMARRY, RANGA REDDY to be extended as the Hon'ble Chief Minister has assured for sanction of an amount of Rs.5,00,000/-(Rupees Five Lakh Only) to undergo AORTIC ARCH VESSEL DEBRANCHING WITH THORACIC ENDOVASCULAR AORTIC REPAIR TEVAR. .

Necessary action may please be taken for providing treatment to the individual and send the bill after completion of the treatment.

With best wishes,

Yours sincerely,

(Vemula Srinivasulu)

Copy to:
SRI SRIDHAR BABU DUDDILLA ,
Hon'ble MINISTER FOR INFORMATION & TECHNOLOGY AND INDUSTRIES&COMMERCE,LEGISLATIVE AFFAIRS

Copy to:
S SRINIVAS,
S/O S BALAIAH,
H-NO:3-66,MANMARRY, RANGA REDDY

Note:- This letter does not require physical signature and this certificate can be verified by scanning QR code printed on this letter.

# తల్లిని కోల్పోయిన బిడ్డకు ఆర్థిక సహాయం అందజేసిన : జక్కిడి రఘువీర్ రెడ్డి

ఎల్బీనగర్ నీలగిరి వార్త(అక్టోబర్ 23):



మన్సూరాబాద్ డివిజన్ డబుల్ బెడ్రూం చెందిన బాలెముల వేణు భార్య దీపిక ప్రసవం సమయంలోలి అకాల మరణం చెందిన విషయాన్ని మనసురాబాద్ డివిజన్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రఘువీర్ రెడ్డి దృష్టికి క్రాంతి కుమార్ తీసుకు వచ్చిన వెంటనే స్పందించిన రఘువీర్ రెడ్డి ఆ కుటుంబాన్ని కలిసి తల్లిని కోల్పోయిన ఆ బిడ్డ ప్రస్తుత అవసరాలకు తన వంతు ఆర్థిక సహాయం అందించి, కెసిఆర్ కిట్ అందజేయడం జరిగింది.చిన్నారి పాప భవిష్యత్ అవసరాలకు తగిన సహాయం చేస్తానని, వారి కుటుంబానికి అండగా ఉంటానని వారికి హామీ ఇవ్వడం జరిగింది. మానవతా దృక్ప థం ఉన్న వారు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఆ బిడ్డకు అండగా నిలవాలని కోరారు.

# పార్టీ లో ప్రతి ఒక్కరూ నిబద్ధత , క్రమశిక్షణ తో పని చేయాలి

టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ సుదగాని హరిశంకర్ గౌడ్

నీలగిరి వార్త ప్రతినిధి ( టి.రమేష్ )కుత్బుల్లాపూర్:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట్ లో టిఆర్పి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగాల గంగధార్ అధ్యక్షతన నిర్వహించిన టిఆర్పి ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా ఇంఛార్జ్ శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ లో ప్రతి ఒక్కరూ నిబద్ధత , క్రమశిక్షణ తో పని చేయాలని అన్నారు మేడ్చల్ – మల్కాజ్ గిరి జిల్లా మరియు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సంబంధించి పార్టీ కన్వీనర్,కో కన్వీనర్ ల ఎంపిక ప్రక్రియలో భాగంగా కార్యకర్తలు, నాయకులతో చర్చించారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ టిఆర్పి నాయకులు శ్రీనివాస్ ,శ్రీ నర్సింహ్మ గారు, దుర్గ ప్రసాద్ గారు, దేవేందర్ యాదవ్ గారు, మహిళ నాయకురాలు వి సుహాసిని , శ్రీ ఎ శైలజ మరియు నాయకులు, కార్యకర్తలు , మహిళాలు తదితరులు పాల్గొన్నారు.




# రాజన్న ఆలయం వద్ద 100మంది పేదలకు, భక్తులకు అన్నదానం

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1644 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా గురువారం రోజున రాజన్న ఆలయం వద్ద 100 మంది పేదలకు అన్నార్తులకు మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగాలి కోహెడ రాము శర్మ కీర్తన దంపతులు,నెరేళ్ళ రాజు లావణ్య దంపతులు, మాటేటి సమ్మయ్య గాయత్రి శాశ్వత దాతలుగా డాక్టర్ జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప స్వప్న సంపత్ గణాచారి మఠం శైలజ సాంబశివు దేవరాజు ఉమ బాల చందర్ రాజు రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్చంద్ర శిరీష సాయిచంద్ర శర్వాణి రవిచంద్ర హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.
ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మధు మహేష్, గొంగళ్ల రవికుమార్, నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, సగ్గు రాహుల్, పసుల శ్రీధర్, గొట్టం శ్రీనివాస్ పాల్గొన్నారు



# సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గవాయి మీద జరిగిన దాడికి నిరసన

**నవంబర్ 1న చలో హైదరాబాద్ దళితుల ఆత్మగౌరవ మహా ప్రదర్శన విజయవంతం చేయండి.:**

**బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ**

**ఆత్మగౌరవ అస్తిత్వ పోరాటాల యోధుడు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పిలుపుమేరకు**

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ భవనం జమ్మిగడ్డ నందు సూర్యాపేట నియోజకవర్గం ముఖ్య కార్యకర్తల సమావేశ జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సూర్యపేట జిల్లా ఇన్చార్జి బక్షలకూరి వెంకటేశ్వర్లు మాదిగ మరియు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజన్న మాదిగ హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 7న సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ పై జరిగిన దాడిని రాజ్యాంగంపై మరియు ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా పరిగణిస్తూ దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్ నగరంలో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ మహాప్రదర్శనను మహాజననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో తలపెట్టడం జరిగింది .ఈ ప్రదర్శనకు ప్రతి జాతీయ, రాష్ట్ర ,జిల్లా, మండల, నాయకులు తన సొంత గ్రామం నుంచి 100 మంది పైగా కార్యకర్తలను



తరలించాలని పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయిపై చెప్పు విసిరిన వ్యక్తిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి నాయకులు చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ ,ఎర్ర వీరస్వామి మాదిగ, పాల్వాయి బాలయ్య మాదిగ, దైద శ్రీనివాస్ మాదిగ, కళా నేత గంట బిక్షపతి మాదిగ, చెరుకుపల్లి సతీష్ మాదిగ, మేడి కృష్ణ మాదిగ, యాతాకుల లింగన్న మాదిగ, గంగాధర్ లక్ష్మీకాంత్ మాదిగ, మోహన్ మాదిగ ,మొండి కత్తి మనోజ్ కుమార్ మాదిగ ,నరాల రాజు మాదిగ, తదితరులు పాల్గొన్నారు

# మాధవరం మండల పరిషత్ ప్రాథమికున్నంత పాఠశాలను, అంగన్వాడి కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లాకలెక్టర్

**విద్యార్థులు కష్టపడి చదివితేనే భవిష్యత్ బాగుంటుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:**

**అక్టోబర్ 23**

మునగాల:గురువారం ఆయన మునగాల మండలం మాధవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. 7వ తరగతి విద్యార్థులతో తెలుగు పాఠాలు చదివించగా, వారు సరిగ్గా చదవకపోవటంతో పాటు,హోమ్ వర్క్, నోట్ బుక్స్ సరిగ్గా లేకపోవటంతో ఉపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎం.ఈ.ఓ. పాఠశాలను సందర్శించి విద్యార్థుల ఫలితాలు,ఉపాధ్యాయుల పనితీరుపై నివేదిక ఇవ్వాలని చరవాణి ద్వారా డి ఈ ఓ అశోక్ ని ఆదేశించారు. విద్యార్థులకు మాతృ భాషైనా తెలుగులో రాయటం, చదవటంలో సామర్థ్యాలు పెంపోదించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ప్రతి రోజు తెలుగు,ఇంగ్లీష్ ఒక పేజీ రాయాలని,రెండు పేజీలు చదవాలని మరలా రెండు నెలల తర్వాత ఈ పాఠశాలకు వస్తానని, అప్పటిలోగా ప్రతి ఒక్కరు తెలుగు, ఇంగ్లీష్ సబ్జెక్ట్ లలో పట్టు సాధించాలని అన్నారు. ఒకటవ తరగతి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, అంకెలు చదివించారు.పేరు, తల్లిదండ్రుల పేరు,ఊరు, మండలం పేర్లు అడిగి తెలుసుకొని పిల్లలు చాలా హుషారుగా ఉన్నారని కితాబునిచ్చారు.ప్రతి రోజు ఇంటి వద్ద రెండు గంటలు పాటు చదువుకోవాలని పిల్లలకు సూచించారు. అంగన్వాడీ పిల్లలతో ముచ్చటించారు అలాగే మంచిగా పాటలు పాడటంతో సంతోషం వ్యక్తం చేశారు. భాలింతలు, గర్భిణీ లు,హై రిస్క్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానఉపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయులు మురళి కృష్ణ, మణెమ్మ, అంగన్వాడీ టీచర్లు అనిత, సదాలక్ష్మి తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# జంకు తండ గ్రామ పంచాయతీలో ఎస్సీ కులాలకు అన్యాయం

**రెండు వందల ఎస్సీ కుటుంబాలు ఐదు వందల ఓటర్లు ఉన్నా కనీసం ఒక్క వార్డు నెంబర్ స్థానం కూడా కేటాయించలేదు**

**అధికారులు వెంటనే స్పందించాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేసిన ఎస్సి నాయకులు**

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 23**

మిర్యాలగూడ మండలంలోని జంకు తండా గ్రామ పంచాయతీ పరిధిలో ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన రెండు వందల కుటుంబాలు మరియు ఐదు వందలకు పైగా ఓటర్లు ఉండగా కనీసం ఒక్క వార్డ్ మెంబర్ స్థానం కుడా కేటాయించక పోవడం చాలా బాధాకరమని ఎస్సీ ఓటర్లు అధికారులపై మండిపడుతున్నారు గతంలో వెంకటాద్రిపాలెం జంకు తండా కలిసి ఉమ్మడి గ్రామ పంచాయతీగా ఉండేవని తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కెసిఆర్ ప్రభుత్వం తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటుచేసిన క్రమంలో జంకు తండ ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పడింది కొత్త గ్రామపంచాయగా ఏర్పడిన తర్వాత కూడా పాత ( 2011) జనాభా లెక్కల ప్రకారం జంకు తండా గ్రామంలో ఉన్న ఎస్సీ జనాభాను జీరోగా చూపించి రాజకీయంగా ఎస్సీ సామాజిక వర్గానికి అన్యాయం చేస్తున్నారని వాపోయారు అధికారులు ఇప్పటికైనా కళ్లు తెరిచి తమ సామాజిక వర్గ ఓటర్లకు అనుగుణంగా వార్డు మెంబర్లను కేటాయించాలని కోరుతున్నారు అదేవిధంగా ఎస్సీ ప్రజల



సమస్యలపై సబ్ కలెక్టర్ ఆఫీసులో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో కామిశెట్టి శ్రీనివాస్, మైనం భరత్, అన్నపూరి నాగరాజు, వేదవేట్ల బన్నీ, బుడిగపాక సోమయ్య, అంకురి ప్రేమ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రేపాల గ్రామ తెలుగు నాట్యమండలి ఆధ్వర్యంలో ఘనంగాతెలంగాణ తొలి కవి కేఎల్ రావు, గారి101వ జయంతి వేడుకలు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**అక్టోబర్ 23**

మునగాల:-మునగాల మండలం రేపాల గ్రామంలో గ్రంథాలయం వద్దగల కీర్తిశేషులు కేఎల్ నరసింహారావు విగ్రహం వద్ద 101 వ జయంతి వేడుకలు గ్రామ వెలుగు నాట్యమండలి మరియు కేఎల్ మెమోరియల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామ వెలుగునాట్యమండలి అధ్యక్షులు మొగిలి చర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, కే ఎల్ నరసింహారావు గ్రామ వెలుగు నాట్య మండలి కొరకు అహర్నిశలు పనిచేశారు ఈరోజు రేపాలకి ఇంత గుర్తింపు వచ్చింది అంటే వారి వల్లనే వారు రేపాల పరగనాకే కాకుండా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా పేరు ప్రఖ్యాతలు ఉన్నవారు వారికి గురువారం శతజయంతి జరుపుకోవాలని మన అదృష్టంగా భావిస్తున్నాను. అదేవిధంగా జాతీయ బీ.సీ.సంక్షేమసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మరియు గ్రామ వెలుగు నాట్యమండలి మాజీ అధ్యక్షుడు పొనుగోటి రంగా మాట్లాడుతూ, కె.ఎల్ నరసింహారావు 1946లో గ్రామ వెలుగు నాట్యమండలి స్థాపించినారు ఆనాటి నుండి ఈనాటి వరకు రేపాల గ్రామంలో ఇంటికి ఒక కళాకారులు ఏర్పడినారు వారు రేపాలకు మొట్ట మొదటి సారిగా కరెంటును తీసుకొచ్చినారు ఒక్క తెలంగాణలే కాకుండా ఆంధ్రప్రదేశ్ లో కూడా వారికి చాలా ఆదరణ ఉన్నది వారు రాసిన నాటికలు నాటకాలు ప్రభుత్వం తీసుకొని వాటిని ప్రచురించటం జరిగింది తెలుగు విశ్వవిద్యాలయంలో వారి రచనలను భద్రపరిచినారు. తెలంగాణ తొలి



మాండలిక భాషలో వారు మొట్టమొదటిగా నాటకాలు రాసినారు వారు దూరదర్శన్ లో ప్రభుత్వ ఉద్యోగిగా పని చేసినారు వారు చేసిన సేవలు ఈ గ్రామానికి మరువలేనివి అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వెలుగు నాట్య మండలి ప్రధానకార్యదర్శి సారిక పెద్దరామయ్య, కెల్ మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు పందిరి పుల్లారెడ్డి, కళాకారులు సారిక పెద్ద లింగయ్య, గవిని కోటయ్య, గవిని పెద్ద లక్ష్మీనరసింహం, పల్లి ఆదిరెడ్డి, కుంటిగొర్ల వెంకటేశ్వర్లు, గండు హనుమంతు, బెజవాడ సీతారాములు, బత్తుల నరసయ్య, పల్లి జానారెడ్డి, బెజవాడ కృష్ణయ్య, చిట్యాల రమేష్, రావు జానకమ్మ, బెజవాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 25న హుజూర్నగర్ లో జరిగే మెగా జాబ్ మేళా లను విజయవంతం చేయండి : కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి జిల్లేపల్లి వెంకటేశ్వర్లు

**మునగాల: ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 23**

మునగాల:'ఈనెల25-10-2025 న శనివారం హుజుర్నగర్ల లో తలపెట్టిన మెగా జాబ్ మేళా ను విజయవంతం చేయాలని మునగాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలప్రధానకార్యదర్శి జిల్లపల్లి వెంకటేశ్వర్లు కోరారు,ఈనెల 25 నా గౌరనీయులు రాష్ట్ర భారీ నీటి పారుదల మరియు పౌర సరఫరాల శాఖమాత్యులు శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, మరియుగౌరవ కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఉత్తమ్ పద్మావతి రెడ్డి, ఆధ్వర్యంలో 150 కంపెనీ ల చే నిరుద్యోగయువత కు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించే బృహత్తర సంకల్పం తో చేపడుతున్న కార్యక్రమం మెగా జాబ్ మేళానివారు తెలియజేశారు, ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలకాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు కాలే సామిల్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తక్కెలపాటి సాయి, మండలకార్యదర్శి పనస విజయ్ మండల మైనార్టీ నాయకులు పాషా, కోట ప్రవీణ్, జావిద్, రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ కార్యాలయంలో బ్యాంకర్స్ తో సమావేశం

**దేవరకొండ నీలగిరి వార్త**

పట్టణ మహిళా సంఘాలు రుణాలు వీధివిక్రయదారులకు బ్యాంకు రుణాలు కొత్త సంఘాల ఏర్పాటు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో బ్యాంకర్స్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి సమావేశం లో మహిళా సంఘాల ఋణం మంజూరి, విధి వ్యాపారుల ఋణం మంజూరి, కొత్త సంఘాల ఏర్పాటు చేయడం గురించి మాట్లాడడం జరిగింది మరియు ఇట్టి సమావేశం లో మునిసిపల్ కమీషనర్ వై. సుదర్శన్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన పీఎం ఎస్బి వై కి అందరు వాహనదారుల నుండి దరఖాస్తు స్వీకరించాలి అని మునిసిపల్ సిబంది మెప్మా రిసోర్స్ పర్సన్ (ఆర్.పి) లకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఇట్టి పీఎం ఎస్బివై భీమా కు సంవత్సరానికి 20 రూపాయిలు చెలిస్తే ప్రమాదం జరిగినపుడు 2 లక్షల వరకు భీమా వర్తిస్తుది అని చెప్పడం జరిగింది. ఇట్టి సమావేశంలో మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్, డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ శివాజీ, దేవరకొండ మున్సిపాల్ కమిషనర్ వై. సుదర్శన్ ,మెప్మా టీ.ఎం.సీ. జగమంతు, డి. ఇ. ఓ. జహంగీర్ మెప్మా ఆర్ పి. లు పాల్గొనడం జరిగింది.




# అప్పుల బాధతో రైతు ఆత్మహత్య ...

**చండూరు,**

**నీలగిరి వార్తా ప్రతినిధి,**



అప్పుల బాధ తట్టుకోలేక ఓ రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన నల్గొండ జిల్లా చండూరు మండలంలో బుధవారం రాత్రి జరిగింది. చండూరు ఎస్సై వెంకన్న మృతుని కుమారుడు కిరణ్ కుమార్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు తెలిపిన వివరాల ప్రకారం.. . చండూరు మండలంమెండువారిగూడెం గ్రామానికి చెందిన నంద్యాల నర్సిరెడ్డి (48) తండ్రి చంద్రారెడ్డి, కులం: రెడ్డి, వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడు. పంట పెట్టుబడి అవసరాల నిమిత్తం అప్పులు పెరిగిపోవడంతో అవి తీర్చే మార్గం లేక మనస్థాపం చెంది చండూరు కు వచ్చిన ఆయన స్ఫూర్తి స్కూల్ పక్కన రాత్రి 11 గంటల 30 నిమిషాలకు అపస్మారక స్థితిలో పడి ఉండడంతో గమనించిన స్థానికులు కుటుంబ సభ్యులకు పోలీసులకు సమాచారం అందజేశారు. అప్పటికే పురుగుల మందు తాగి మృతి చెందారు. మృతుని కమారుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# మెగా జాబ్ మేళా నిరుద్యోగులకు చక్కటి అవకాశం

**యువతరం సద్వినియోగం చేసుకోవాలి**

**మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్**

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త:**

**అక్టోబర్ 23**



మునగాల:ఈనెల 25న శనివారం హుజూర్నగర్ పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా నిరుద్యోగ యువతి యువకులకు ఒక చక్కటి అవకాశం అని, యువతరం ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ స్థానిక పోలీస్ స్టేషన్ నందు నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ మేళ లో పాల్గొనాలన్నారు ఈ జాబ్ మేళాలో సుమారు 150 కంపెనీలు పాల్గొని సుమారు 5000 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాయని ఆయన తెలిపారు, పదో తరగతి నుండి ఇంటర్మీడియట్ ఐటిఐ డిగ్రీ బి ఫార్మసీ బిటెక్ ఎంటెక్ ఎంబీఏ మరియు వృత్తి విద్యా కోర్సులు అభ్యసించిన విద్యార్థిని విద్యార్థులు, ఈ మెగా జాబ్ మేళాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని కావున మండలంలోని యువతీ యువకులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థానానికి చేరాలని ఎస్సై బి ప్రవీణ్ కుమార్ సూచించారు.

# శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో కార్తీక మాసం ఆకాశ దీపోత్సవం

**వడ్డేపల్లి గోపా2ల్ గీతల వివాహ వార్షికోత్సవ సందర్భంగా దేవాలయంలో**

**ప్రత్యేక పూజలు దంపతులను సన్మానించిన ఆలయ కమిటీ**

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి దేవాలయంలో గురువారం కార్తీకమాసం ఆకాశ దీప కార్యక్రమాలు అత్యంత వైభవంగా భక్తుల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆలయ అధ్యక్షులు వనం జగదీశ్వర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు ఆకాశ దీప కార్యక్రమంలో పాల్గొని కార్తీక మాసం పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ పట్టణానికి చెందిన వడ్డేపల్లి గోపాల్ గీతల వివాహ వార్షికోత్సవం పురస్కరించుకొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ అభివృద్దే ప్రధాన లక్ష్యం

### దేవరకొండ లో రోడ్లకు 470 కోట్లు మంజూరు
### ముఖ్యమంత్రికి, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ప్రధాన లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ అన్నారు. గురువారం దేవరకొండలో ఆయన నివాసంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లా డుతూ.. దేవరకొండ నియోజకవర్గం పరిధిలో రోడ్ల నిర్మాణానికి 470 కోట్లు మంజూరు అయినట్లు తెలిపారు. పంచాయతీల శాఖ, ఆర్ అండ్ బి, గిరిజన శాఖ, హామ్ నిధుల నుండి నియోజకవర్గ పరిధిలో బీటీ రోడ్లు, కాజ్ వే ల నిర్మాణానికి గాను 470 కోట్ల నిధులు మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, గిరిజన శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. దేవరకొండ నియోజకవర్గం పరిధిలోని కొండమల్లేపల్లి లో ఆర్టీఏ కార్యాలయం మంజూరు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర కుమార్ వ్యక్తిగత విమర్శలకు రాజకీయ సవాల్ విసిరిన ఎమ్మెల్యే బాలు నాయక్ తనపై వ్యక్తిగత ఆరోపణలు చేసిన రాజకీయ ప్రత్యర్థి మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పై తీవ్ర విమర్శలు గుప్పిస్తూ... వ్యక్తిగత ఆరోపణలు పునరావృతం అయితే మీ చిట్టా విప్పుతానని హెచ్చరించారు. రాబోయే



స్థానిక ఎన్నికలలో రవీంద్ర కుమార్ స్వగ్రామం రత్య తండా తో పాటు ఇటీవల కొంతమందిని కాంగ్రెస్ కార్యకర్తలను బిఆర్ఎస్ లో చేర్చుకున్న పెద్ద ఆడిచర్లపల్లి మండలం ధర్మరేఖ్యతండాలలో నువ్వు గాని, నీ మనుషులను గాని నిలబెట్టి గెలవాలని, మీరు గెలిస్తే నేను రాజకీయ సన్యాసం చేస్తానని, రాబోయే ఎన్నికలలో మా సత్తా ఏంటో చూపిస్తామని రవీంద్ర కుమార్ కు ఎమ్మెల్యే బాలునాయక్ రాజకీయ సవాల్ విసిరారు.

## కాంపౌండ్ వాల్ కడుతుండగా 11 కెవి ఎలక్ట్రికల్ వైర్ ప్రమాదశాత్తు తగిలి షేక్ చిన్న సైదులు మృతి

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 23**

మునగాల:గురువారం ఉదయం అందాజా 11:30 గంటల సమయంలో ముకుందాపురం గ్రామానికి చెందిన షేక్ చిన్న సైదులు తండ్రి సైదులు కులం దూదేకుల గుత్తి తాపీ మేస్త్రి అదే గ్రామానికి చెందిన జెట్టి శ్రీరాములు యొక్క కాంపౌండ్ కూడా కట్టడానికి కూలికి వెళ్లగా అతనితోపాటు షేక్ సైదా హుస్సేన్ షేక్ నాగుల్ మీరా షేక్ సహిన అందరు కలిసి పని చేస్తున్న సమయంలో పిల్లలు గుంటలు పుట్టింగ్ పెట్టే క్రమంలో చేర్చిన సైదులు పక్కన ఉన్నటువంటి ఐరన్ పైపు పట్టుకొని పైకి లేపగా పైన వెళ్తున్నటువంటి 11 కేవీ ఎలక్ట్రికల్ వైరు ప్రమాదవశాత్తు తగిలి షేక్ చిన్న సైదులు అక్కడికక్కడే కరెంట్ షాక్ తగిలి కింద పడిపోగా వెంటనే పక్కన ఉన్నటువంటి వారు 108 అంబులెన్స్ ద్వారా కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వెళ్తుండగా మార్గమధ్యంలో చనిపోయినాడు అతిపాడు ని కోదాడ గవర్నమెంట్ మార్చు పెట్టినారు మృతునికి ముగ్గురు ఆడపిల్లలు సంతానం కలరు అందరి పెళ్లిళ్లు అయిపోవడం జరిగింది రెండవ కూతురు షేక్ బిబి దరఖాస్తు ఇవ్వగా ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేయనైనది

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**దేవరకొండ నీలగిరి వార్త**




ప్రభుత్వం పేదలకు అందించే సన్నబియ్యాన్ని అక్రమంగా తరలిస్తూ పోలీసులకు పట్టుబ డ్డారు. దేవరకొండ మండలంలోని 20 క్విం టాళ్ల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న మహి ళను దేవరకొండ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. దేవరకొండ పోలీసులు పెట్రో లింగ్లో భాగంగా దేవరకొండ మండలంలోని శేరిపల్లి గ్రామ శివారులో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా చింతపల్లి మండలం నరసన్న పల్లి గ్రామం నుండి దేవరకొండకు వస్తున్న టాటా ఏసీ వాహనం టీఎస్ 31 0913 వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ప్రభుత్వం పేదలకు అందించే రేషన్ బియ్యం 50 క్వింటాళ్లు నిలువ చేసి అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. వాహనాలను పోలీస్ స్టేషన్కు తరలించి మహిళపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నారాయణరెడ్డి తెలిపారు .ఈ తనిఖీలలో కానిస్టేబుల్ ఎం. శివ రాజ్ కుమార్ , హెచ్ జి సింహాద్రి ,తదితరులు పాల్గొన్నారు

## తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తాం : కలెక్టర్ ఇలా త్రిపాటి





### నాగార్జునసాగర్ ఎడమ కాలువలో తండ్రిని,అన్నను కోల్పోయిన నిత్య
### పున్న నిత్యకు 5 లక్షల చెక్కు అందజేత, అధైర్య పడవద్దు అండగా ఉంటాం కష్టపడి చదివి పలువురికి ఆదర్శంగా నిలవాలి అని సూచించిన కలెక్టర్ నీలగిరి వార్త కథనానికి స్పందించిన అధికార యంత్రాంగం

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/**

వేములపల్లి మండల కేంద్రంలో గత నెల సాగర్ ఎడమ కాలువలో వినాయకుని నిమజ్జనం చేసి ఆగి కాళ్లు కడుక్కుంటున్న సమయంలో చిన్నారి యొక్క తండ్రి అన్న ఇద్దరు సాగర్ ఎడమ కాలువలో మృతిచెందిన సంఘటన తెలిసిందే. ఈ క్రమంలో గురువారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి చేతుల మీదుగా అనాథగా మారిన బాలిక మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ కస్తూర్బా గాంధీ పాఠశాలలో విద్యను అనుసరిస్తున్న పున్న నిత్య కు ప్రభుత్వం అందించిన రూ. 5 లక్షల చెక్కును వేములపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులను అన్నను కోల్పోయి అనాథ బాలికతో మాట్లాడి వారి విద్య, జీవన విధానం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహకరిస్తున్నామని అన్నారు. కష్టపడి చదివి జీవితంలో నిలదొక్కు కోవాలని, పలువురికి ఆదర్శంగా నిలవాలని సూచించారు. చెడు ఆలోచనలు చేయవద్దని, మంచి మార్గాల్లో పయనించాలని సూచించారు. ఈ ప్రభుత్వం అండగా ఉంటుందని బాలికకు మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ, మండల తాసిల్దార్ హేమలత, మాడుగులపల్లి మండల తాసిల్దార్, డిటి కోటేశ్వరి, ఆర్ ఐలు, జిపిఓలో, ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వేములపల్లి మండల కేంద్రంలో ఘనంగా ప్రభాస్ జన్మదిన వేడుకలు

**నీలగిరి వార్త/ మిర్యాలగూడ/ అక్టోబర్ 23**

పాన్ ఇండియా సూపర్ స్టార్ యంగ్ రెబల్ స్టార్ మొగల్తూరు ముద్దుబిడ్డ ప్రభాస్ రాజ్ జన్మదిన వేడుకలు వేములపల్లి లో అభిమానుల మధ్యలో ఘనంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే అన్ని చిత్రాలు విజయవంతం కావాలని, తెలుగు సినిమాను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేసిన బాహుబలి ప్రభాస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుట్టల వెంకటేష్, ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు



# రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటాం

### ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వట్టెంల లో ధాన్యం కొనుగోలు ప్రారంభం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రైతులు పండించిన ధాన్యం చివరి గింజ వరకు కొంటాం అని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారువేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో ఫ్యాక్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ లో సుమారు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 240 వరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ. 2389, సాధారణ రకానికి రూ. 2369 మద్దతు ధర కల్పిస్తున్నామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 అదనంగా బోనస్ అందిస్తామని ప్రకటించారు. రైతులు అధికారుల సూచన మేరకు ధాన్యం తరలించాలని, తేమ 17 శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.రైతులకు ఇబ్బందులు కలుగకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నదని విప్ తెలిపారు. రైతులకు ఎల్లప్పుడూ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని విప్ గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు చూడాలని, సరిపడా టార్పలిన్ కవర్లు, గన్ని సంచులు,ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని విప్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజా వరకు కొంటామని పేర్కొన్నారు.ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీటప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడం కోసం ఇందిర మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కొట్లు పై చిలుకు బ్యాంక్ లింకజ్ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.. రాష్ట్రంలో మొదటి విడతలో మహిళా సమైక్య సంఘాలకు బస్సు మంజూరు చేస్తే వేములవాడ రూరల్ మండల మహిళా సమైక్య కు 30 లక్షలతో బస్సు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు..మహిళలు ముందుకు వస్తె రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తాం అన్నారు





## జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలపాలి

### టీం వర్క్ చేయాలి: ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్..
### వివిధ శాఖల జిల్లా అధికారులతో సమీక్ష

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పథకాలు విజయవంతంగా అమలు చేస్తూ.. జిల్లాను అన్ని రంగాల్లో ప్రథమ స్థానంలో నిలిపేలా పని చేయాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అన్ని శాఖల అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలని ఆదేశించారు. అన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రెసిడెన్షియల్, అన్ని విద్యాలయాల్లో మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందించాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణికి అన్ని శాఖల అధికారులు సమయానికి హాజరుకావాలని ఆదేశించారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ గడ్డం నగేష్, ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



## నందివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను - సందర్శించిన జిల్లా కలెక్టర్

### - మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
### - కష్టపడి చదివి పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం , నందివాడ గ్రామంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ బుధవారం సందర్శించారు..ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10 వ తరగతి విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత అయ్యేలా సన్నద్ధం చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు .అదేవిధంగా పాఠశాలలో విద్యార్థుల నమోదు పెంచేలా చూడాలని, ప్రత్యేక తరగతులు నిర్వహించి చదువులో వెనుకబడిన వారిని గుర్తించి వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని ఆన్నారు. 10 వ తరగతిలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారని సిలబస్ ఎంత వరకు పూర్తయిందని , తదితర ప్రధానో పాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.10 వ తరగతి విద్యార్థుల చేత బోర్డు పై ఉన్న పదాలను చదివించారు. విద్యార్థులు అందరూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని 100% ఉత్తీర్ణత సాధించాలని, జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు అనంతరం ఎండిఎం (మధ్యాహ్న భోజనం) ను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలనీ,



నాణ్యత ప్రమాణాలు పాటించి మంచి ఆహారం అందించాలని, వంట చేసేటప్పుడు,వడ్డించేటప్పుడు శుభ్రత పాటించాలని ఆన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అదే విధంగా స్లాబ్ పై పేరుకుపోయిన చెత్త ను ఎప్పటికప్పుడు శానిటేషన్ వర్కర్ చే శుభ్రం చేయించాలని పేర్కొన్నారు .కలెక్టర్ వెంట డిఇఓ రాజు, ఎంఈఓ రామస్వామి, ఎమ్మార్వో శ్వేత ఎంపీడీవో సయ్యద్ సాజిద్ అలీ , ఎంపీ ఓ సవిత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఓరుగల్లు ప్రధాన ఆలయాలను సందర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన

## ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ చైర్మన్లు అరవిందు కుమార్ విశ్వజిత్ కన్నా.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

అద్భుతమైన వాస్తు కళ గల చారిత్రాత్మక దేవాలయం వేయి స్తంభాల గుడి: ఉత్తర ప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా. వరంగల్ లోని కాకతీయుల కళా సంపదను వీక్షించడానికి విచ్చేసిన ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ అరవింద్ కుమార్ దంపతులు , పంజాబ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్ విశ్వజిత్ ఖన్నా దంపతులు హన్మకొండ, నక్కలగుట్టలోని హరిత కాకతీయ హొటల్ కు విచ్చేసినారు . ఈ సందర్భంగా గురువారం ఎన్పీడీసియల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి , వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ , హన్మకొండ కలెక్టర్ స్నేహ శబరీష్ , వరంగల్ కలెక్టర్ సత్య శారదా, జీడబ్ల్యుయంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి పుష్ప గుచ్చము తో ఆహ్వానం పలికారు. మొదటగా ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్ చైర్మన్లు హన్మకొండలోని వేయి స్తంభాల గుడిని సందర్శించారు. పూజారులు మహా రుద్రాభిషేకం రుద్రేశ్వర స్వామివారికి జరిపించి , వేద పండితులచే ఆశీర్వచనం జరిపించారు. కాకతీయుల కళ చతురతను చూసి అబ్బురపడ్డారు. చైర్మన్లు ఇరువురు మాట్లాడుతూ కాకతీయుల సామ్రాజ కళా పిపాసాకు , శిల్పుల పనితనానికి మచ్చుతునకగా భావితరాలకు నిలుస్తుం దని పేర్కొన్నారు. ఇంతటి ప్రసిద్ధి గల కాకతీయుల వంశానికి చెందిన వేయి స్తంభాల గుడిని దర్శించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు. అనంతరం భద్రకాళి భవాని మాత ఆలయాన్ని దర్శించుకున్నారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు పూర్ణకుంభ తో స్వాగతం పలికారు. భద్రకాళి ప్రధాన అర్చకులు శేషు ఆశీర్వచనం జరిపించారు. తదనంతరం వరంగల్ లోని ప్రసిద్ధి చెందిన ఓరుగల్లు కోటలో ఉన్న కాకతీయ కీర్తితోరణాలు, ఏకశిల గుట్ట, గుండుచెరువు, ఖుష్ మహల్ ను సందర్శించారు. స్వయంభూశివాలయంలో పంచామృతం తో అభిషేకాలు నిర్వహించారు. అక్కడ ఉన్న గైడ్ సూర్య కిరణ్ వివరిస్తూ చరిత్ర ప్రకారం ఈ కోటకు మూడు ప్రాకారాలు ఉన్నాయని , ఆ ప్రాకారాల అవశేషాలు ఇప్పటికి కూడా చూడవచ్చని , మొదటి



ప్రాకారం మట్టితో చేసినది దీనిని ధరణి కోట అని పిలుస్తారని వివరించారు . ఇది 20 అడుగుల ఎత్తు ఉంటుందని , రెండవ ప్రాకారములో ఉన్నది రాతి కోట గ్రానైటు రాళ్ళతో నిర్మితమైనదని గైడ్ చెప్పారు . రాతి కోటకు పెద్ద పెద్ద ఏకశిలా రాతి ద్వారాలు ఉన్నాయని , ఈ ద్వారాల ఎత్తు 30 అడుగులు ఉండి ఏకశిల నిర్మితమైనవి అని తెలిపారు . కోట ద్వారం మీద కీర్తి తోరణాలు ఉన్నాయని (పూర్ణ కుంభం వంటివి). ఈ కీర్తి తోరణాలు ఇప్పటి తెలంగాణ రాష్ట్ర ఆధికారిక చిహ్నంగా ఉన్నాయని చెప్పారు . తదనంతరం చైర్మన్లు ఇరువురు మాట్లాడుతూ ఎంతో ఘన చరిత్ర గల వరంగల్ ను సంద ర్శించడం సంతోషంగా ఉందని , కాకతీయులు నిర్మించిన స్మారక కట్టడాల్లో కోటలు, సరస్సులు, దేవాలయాలు, రాతి ద్వారాలు పర్యాటక ఆకర్షణగా ఉన్నాయని అన్నారు .ఎన్పీడీసియల్ సీఎండీ శ్రీ కర్నాటి వరుణ్ రెడ్డి,వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, జీడబ్ల్యుయంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయి శాలువ , మెమొంటోతో ఇరువురిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి . మోహన్ రావు , టి . మధుసూదన్ ,సి . ప్రభాకర్ , హన్మకొండ ఎస్ఈ పి .మధుసూదన్ రావు , వరంగల్ ఎస్ఈ కె . గౌతమ్ రెడ్డి , డి .ఈ లు సాంబరెడ్డి , మల్లికార్జున్ , భాస్కర్ , ఏ.డి. ఈ పి.మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్‌లో ఉప ముఖ్యమంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

## గ్రామాల అభివృద్ధి, రాజకీయాలపై చర్చ.

## దూప దీప నైవేద్యం పథకానికి కృతజ్ఞతలు.

**ముదిగొండ, అక్టోబర్ 23, నీలగిరి వార్త.**

జిల్లా కాంగ్రెస్ నాయకులు మల్లెల అజయ్ ఆధ్వర్యంలో వనం వారి కృష్ణాపురం, ముత్తారం గ్రామాల నాయకులు ప్రజా భవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిశారు. గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిలి తిరపయ్య, మాజీ ఎంపీటీసీ ఏటుకూరి వెంకటేశ్వర్లు, దేవాలయ కమిటీ సభ్యులు చెన్ను అమ్మయ్య, కాకి వీరభద్రం తదితరులు గ్రామాల అభివృద్ధి కోసం వినతిపత్రాలు అందించారు.నాయకులు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, స్థానిక రాజకీయాల గురించి చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న నాయకులకు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు.దూప దీప నైవేద్యం పథకం, గ్రామాల్లో జరుగుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



# నర్సింగ్ స్టూడెంట్స్ ‘ క్యాపింగ్ డే సెరోమని ‘

## ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సులు కీలక పాత్ర పోషించాలి

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 23:**

ట్రైనింగ్ పూర్తి చేసుకున్న నర్సింగ్ విద్యార్థినులు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి కళావతి భాయ్ అన్నారు టేకులపల్లి (వి)లోని ఎం.పి.హెచ్.డబ్ల్యు.(స్త్రీ )ట్రైనింగ్ స్కూల్‌లో జిల్లా మేనేజర్ విజయలత ఆధ్వర్యంలో “క్యాపింగ్ డే కార్యక్రమం” ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ బి. కళావతి బాయి హాజరై విద్యార్థినులను ఆశీర్వదించారు. జి జి హెచ్ సూపరింటెండెంట్ డా. నరేందర్, డీ.పీ.హెచ్.ఎన్.ఓ. శేషు పద్మ , వైద్యాధికారులు, బోధక సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి. కళావతి బాయి మాట్లాడుతూ ట్రైనింగ్ పూర్తి చేసుకుంటున్న విద్యార్థినులు ప్రజల ఆరోగ్య సంరక్షణలో కీలక పాత్ర పోషించాలని, తమ సేవలను సమాజానికి అంకితం చేయాలని, విద్యార్థినులు వైద్య సేవా ప్రమాణాలు తీసుకొని తమ వృత్తిపట్ల నిబద్ధతను ప్రకటించాలన్నారు .




# ఎంఐఎం గుండాల అక్రమ గో రవాణా ఎంఐఎం గుండాలను వెంటనే అరెస్టు చేయాలి

## బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు.-రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అరెస్టుపై ఆగ్రహం-ఖమ్మం జడ్పీ సెంటర్‌లో బీజేపీ ఆందోళన

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 23:**

కాంగ్రెస్ పాలనలో ఎంఐఎం గుండాలు బరితెగించి అక్రమంగా గోవుల రవాణా చేయడం, గో రక్షకులను వృద్ధాప్యంగా చెప్పడం వంటి సంఘటనలు మాఫియాని తలనుతున్నాయని బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు అన్నారు. మెడ్చెల్ జిల్లా ఘట్కేసర్ వద్ద గోవులను అక్రమంగా తరలిస్తుండగా అడ్డుకున్న గోరక్షకుడు సోను (ప్రశాంత్)పై ఎంఐఎం గుండాలు తుపాకీ కాల్పులు జరిపిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, ఆ ఘటనకు వ్యతిరేకంగా నిరసన తెలిపిన రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావును పోలీసులు అరెస్ట్ చేయడం బీజేపీ వర్గాలను ఆగ్రహానికి గురిచేసింది. ఈ నేపథ్యములో ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం జడ్పీ సెంటర్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి కార్యకర్తలు నాయకులు ఎంఐఎం గుండాలకు, కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ గోవులను రక్షించేందుకు కృషి చేస్తున్న సోను (ప్రశాంత్)పై తుపాకీ కాల్పులు జరగడం హిందూ ధర్మంపై దాడి. దీనిపై ప్రశ్నించిన మన రాష్ట్ర అధ్యక్షుడు నారపరాజు రామచంద్రరావు ని ప్రభుత్వం అరెస్ట్ చేయడం దౌర్జన్యం. కాంగ్రెస్ పాలనలో ఎంఐఎం గుండాలు, అక్రమ మాంసం రవాణా మాఫియా తలెత్తుతున్నాయ్. ఇది ప్రజా స్వామ్యంపై దాడి. ప్రభుత్వం వెంటనే ఎంఐఎం గుండాలను అరెస్ట్ చేసి, బీజేపీ నేతపై చేసిన అన్యాయాన్ని సరిదిద్దాలి” అని ఆయన తీవ్రంగా అన్నారు.నేతలు రాష్ట్రవ్యాప్తంగా గోరక్షణ, హిందూ రక్షణ పేరుతో జరుగుతున్న ఉద్యమాలను అణచివేయడం పాలకుల అసహనానికి




నిదర్శనం అని వ్యాఖ్యానించారు. “గోవులను కాపాడమని, దాడులను ఆపమని చెప్పడం నేరమా? ప్రజల మనోభావాలను దెబ్బతీస్తే, బీజేపీ ప్రజా ఉద్యమాన్ని ముమ్మరం చేస్తుంది” అని నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం గోమాత పట్ల ఉన్న భక్తిని అవమానిస్తోంది”, “గోరక్షకులపై దాడులు ఆపకుంటే ఉద్యమం ఆగదు అని అన్నారు. గోరక్షణ అంటే కేవలం మతపరమైన భావం కాదుబీ అది భారతీయ సంస్కృతి, పర్యావరణ రక్షణకు ప్రతీక. కానీ ప్రస్తుత పాలకులు దీనిని రాజకీయంగా చూస్తున్నారు. హిందూ భావాలను అవమానిస్తే ప్రజలు మౌనం వహించరు అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు గుత్తా వెంకటేశ్వర్లు మరియు నల్లగట్టు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు పాలేరు అసెంబ్లీ కంటెస్టెడ్ అభ్యర్థి నున్న రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బానోత్ రవి, వీరవెల్లి రాజేష్, బండారు నరేష్ మరియు నకిరికంటి వీరభద్రం, శ్రీరామనేని మనీ,మందా సరస్వతి, ఆఫీస్ సెక్రటరీ నక్క రవి, మీడియా కన్వీనర్ నెల్లూరి బెనర్జీ,రేఖా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండలోని తేజస్వి స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు, స్కూల్ ఎదుట తల్లిదండ్రుల ఆందోళన.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**



హనుమకొండలోని నయీమ్ నగర్ లో ఉన్నటువంటి తేజస్వి స్కూల్లో విద్యార్థుల వరస మరణాలు తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి..నెల రోజుల కిందట ఒక విద్యార్థి ఆడుకుంటూ కింద పడి హార్ట్ ఎటాక్ వచ్చి చనిపోవడంతో భారీ ఎత్తున బంధువుల వచ్చి ఆందోళన చెప్పటారు.ఈ ఘటన మరవక ముందే నాలుగవ తరగతి చదువుతున్న బానోతు సుజిత్ ప్రేమ్ అనే విద్యార్థి క్లాస్ రూమ్ లోనే కింద పడడంతో స్కూల్ యాజమాన్య హాస్పిటల్ కి తీసుకెళ్లారు. విద్యార్థికి పరీక్షించి డాక్టర్లు బ్రెయిన్ డెడ్ కావడంతో చనిపోయాడని నిర్ధారణ వరుసగా తేజ స్కూల్లో జరుగుతున్న సంఘటనలతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన గురవుతున్నారు వెంటనే విద్యాశాఖ అధికారులు స్పందించి సంఘటనలకు గల కారణాలను కనుగొనాలని విద్యార్థుల తల్లిదండ్రులు అభ్యర్థిస్తున్నారు.

# కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ప్రభుత్వం పత్తి రైతుల కోసం ప్రారంభించిన కపాస్ కిసాన్ యాప్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. ఉత్పత్తులను కనీస మద్దతు ధర కు సులభంగా , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అమ్ముకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు.గురువారం వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలోని దేసైపెల్లి,ముద్దునూరు,బంధంపెల్లి,గ్రామాల పత్తి రైతులకు కిసాన్ యాప్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులకు స్లాట్ బుకింగ్, పేమెంట్ ట్రాకింగ్, ఆధార్ , భూమి రికార్డుల ద్వారా సులభంగా నమోదు చేసుకోవడం వంటి సదుపాయాలున్నాయని అన్నారు.ఆధార్ నంబర్‌తో స్వీయ-నమోదుతో పాటుమార్కెట్‌లో రద్దీని తగ్గించడానికి , క్యూలను నివారించడానికి స్లాట్ బుక్ చేసుకోవచ్చని అన్నారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా అమ్మకాలు జరుపుకోవడంతో పాటు పేమెంట్ ట్రాకింగ్ వంటి సదుపాయాల ద్వారా లావాదేవీలలో పారదర్శకతను అందిస్తుందన్నారు.ముందుగా ప్లేస్టోర్ నుంచి కపాస్ కిసాన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని యాప్‌లో ఆధార్, భూమి రికార్డులు పట్టాదారు పాస్‌బుక్, పంట రకం, విస్తీర్ణం, ఇతర అవసరమైన వివరాలను నమోదు చేయాలన్నారు.పత్తి అమ్మాలనుకుంటున్న మార్కెట్‌ను ఎంచుకుని స్లాట్ బుకింగ్ చేసుకోవాలని సూచించారు.నాణ్యమైన పత్తి కి మంచి మద్దతు ధర ?8110 వస్తుందని తెలియచేశారు. పత్తి ఏరడానికి కాటన్ బ్యాగ్స్, పాత చీరలు వాడాలని, ప్లాస్టిక్ సంచులు వాడరాదని, తెలియజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ సెంటర్స్, ప్రైమరీ స్కూల్స్ తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , నర్సంపేట ఎడిఏ దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి మాధవి ఏఈఓ లు హనుమంతు, విజయ్, రాజేశ్ ఆయా గ్రామాల పత్తి రైతులు పాల్గొన్నారు.



# జిల్లా పురావస్తు పరిశోధనశాలను సందర్శించిన

## వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

వరంగల్ జిల్లా పురావస్తు పరిశోధన, ప్రదర్శనశాలను గురువారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. అక్కడ ఉన్న శిలాశాసనాలు, విగ్రహాలు, శిల్పకళా సంపదను ఎంపీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, వరంగల్ చరిత్ర, కాకతీయుల సంస్కృతి తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ ప్రాంతపు వారసత్వాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని ఎంపీ అన్నారు. జిల్లా పురావస్తు శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న సంరక్షణా పనుల గురించి ఎంపీ ఆరా తీశారు. పురాతన శిల్పకళ, కాకతీయ శిలాశాసనాలు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి తెలియజేస్తున్నాయని, వీటి సంరక్షణ కొరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో మరిన్ని చర్యలు చేపట్టేలా కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య స్పష్టం చేశారు. జిల్లా పురావస్తు అధికారులు ఎంపీకి వివిధ శిల్ప సంపద, ప్రాచీన నాణేలు, శాసనాల చారిత్రక నేపథ్యాన్ని వివరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ బుజ్జి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానంతో మరో ముగ్గురి ప్రాణాలు కాపాడచ్చు -సీపీ వరంగల్

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

రక్త దానం చేయడం ద్వారా మరో ముగ్గురు వ్యక్తుల ప్రాణాలను కాపాడగలమని వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ దినాన్ని పురస్కరించుకొని కాజీపేట డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలో మడికొండలోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని వరంగల్ పోలీస్ సీపీ ప్రారంభించారు. ఈ శిబిరంలో పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు స్థానిక యువత, వ్యాపారస్తులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. వీరికి సీపీ చేతుల మీదుగా సర్టిఫికెట్లు, పండ్లను అందజేశారు.అనంతరం సీపీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరులను స్మరిస్తూ రక్త దానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన ప్రజలకు అభినందనలు, శాంతి భద్రతల పరిరక్షణకై ప్రాణ త్యాగాలు చేసిన పోలీస్ అమరవీరులను స్మరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని సిపి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, కాజీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి, మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్, రాష్ట్ర రెడ్ క్రాస్ పాలక సభ్యుడు ఇవి శ్రీనివాస్ తో పాటు డాక్టర్లు ఇతర పోలీస్ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# 42వ డివిజన్లో ఘనంగా కొండా మురళి జన్మదిన వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి, పండ్ల పంపిణీ చేసిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ పోచమ్మ మైదాన్ సెంటర్లో గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో 42వ డివిజన్ పారిశుధ్య కార్మికులకు బెడ్ షీట్ల పంపిణీ. బడుగు బలహీన వర్గాల నాయకులు, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని 42 వడివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినం సందర్భంగా గురువారం రోజున రంగసాయిపేటలోని బొడ్రాయి నెహ్రూ సెంటర్ వద్ద కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్" మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్,డివిజన్ అధ్యక్షులు ఎలుగు సాంబేశం,సీనియర్ నాయకురాలు మంతెన సునీత పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేకు ను కట్ చేసి, పండ్ల పంపిణీ చేసినారు. అనంతరం వరంగల్ పోచమ్మ మైదాన్ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు శ్రీ గోపాల నవీన్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మదిన వేడుకలలో 42 వడివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పారిశుధ్య కార్మికులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులకు గోపాల నవీన్ రాజ్" కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ డివిజన్ పార్టీ నాయకులతో కలిసి బెడ్ షీట్లను పంపిణీ చేసినారు.ఈ జన్మదిన వేడుకలలో కాంగ్రెస్ పార్టీ నగర కార్యదర్శి జినుక రమేష్, నాగమయ్య దేవస్థానం డైరెక్టర్లు వనం వేణు, శేంకేషి అనిల్ కుమార్, రామాలయం దేవస్థానం డైరెక్టర్ లు విలసాగరం శ్రీనివాస్ అవునూరి కుమార్ స్వామి, ఇందిరమ్మ కమిటీ మెంబర్ మజ్జిగ తిరుమల, నాయకులు కర్ర కుమార్, పాలకుర్తి సుమన్, సయ్యద్ బషీర్, పోషాల మల్లికార్జున్, వలుపదాసు కృష్ణ, కంచ మల్లయ్య,బి. అనిల్, పాల రంజిత్, ఉప్పునూతల శివ, చిట్ల హేమలత , గుండు శ్రీనివాస్ ,కానుగంటి సహదేవరావు తదితరులు పాల్గొన్నారు .

# ఘన్పూర్ పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయంను సందర్శించిన సిపి

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ బుధవారం వెస్ట్‌జోన్ పరిధిలోని ఘనపూర్ పోలీస్ స్టేషన్ పాటు ఎసిపి కార్యాలయమును సందర్శించారు.వరంగల్ పోలీస్ కమిషనర్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వెస్ట్‌జోన్ పరిధిలోని పోలీస్ స్టేషన్లను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బంది వివరాలను సిపి సంబంధిత స్టేషన్ ఇన్స్‌స్పెక్టర్‌ను అడిగి తెలుసుకోవడంతో పాటు, స్టేషన్ పరిధిలో అత్యధికంగా ఎలాంటి నేరాలు నమోదవుతాయి. స్టేషన్ పరిధిలో ఎన్నిసెక్టార్లు వున్నాయి, సెక్టార్‌వారిగా ఎస్.ఐలు నిర్వహిస్తున్న విధులు, వారి పరిధిలోని రౌడీ షీటర్లు, అనుమానితులు వారి ప్రస్తుత స్థితి గతులను సంబంధిత సెక్టార్ ఎస్.ఐని అడిగి తెలుసుకోవడంతో పాటు స్టేషన్‌వారిగా బ్లూకోల్ట్స్ సిబ్బంది పనితీరుతో పాటు, వారు విధులు నిర్వహించే సమయాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు పలుసూచనలు చేస్తూ ప్రతి స్టేషన్ అధికారి తప్పనిసరిగా రౌడీ ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై ప్రత్యక్షంగా ఆరా తీయాలని, ఆర్థిక సైబర్ నేరాలకు సంబంధించి కేవలం కేసు నమోదు చేయడమే తమ బాధ్యతనే కాకుండా సైబర్ నేరాలకు సంబంధించి నేరానికి పాల్పడిన నేరస్థుల మూలాల కూడా దర్యాప్తు అధికారులు కనిపెట్టి నిందితులను అరెస్టు చేయాలని. గంజాయితో పాటు ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి క్రయ విక్రయాలపై స్టేషన్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి మత్తు పదార్థాల నియంత్రణకై నిరంతరం పనిచేయాలని. నేరాల నియంత్రణకై విజుబుల్ పోలీసింగ్ అవసరమని, ఇందుకొసం నగరంలో నిరంతం పోలీసులు పెట్రొలింగ్ నిర్వహించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సూచించారు.పోలీస్ కమిషనర్ వెంట వెస్ట్ జోన్ డిసిపి రాజ మహేంద్ర నాయక్, ఏసీపీ భీం శర్మ, ఘన్పూర్ ఇన్స్ స్పెక్టర్ వేణు తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మెన్ లను కలిసిన

- బల్దియా కమిషనర్ దంపతులు. - వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
- హరిత కాకతీయ హొటల్ లో పుష్పగుచ్ఛం అందజేత.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నగర పర్యటనకు విచ్చేసిన పంజాబ్, ఉత్తరప్రదేశ్ ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మెన్ లు విశ్వజిత్ ఖన్నా, అరవింద్ కుమార్ లను బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ఎన్ పి డి సి ఎల్ సిఎండి కర్నాటి వరుణ్ రెడ్డి దంపతులు గురువారం హనుమకొండలోని హరిత కాకతీయ హొటల్లో మర్యాదపూర్వకం గా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భం గా బల్దియా కమిషనర్, సిఎండి లు ఎలక్ట్రికల్ రెగ్యులేటరీ కమిషన్ చైర్మెన్ లకు నగర పర్యటనకు గుర్తుగా జ్ఞాపికలను అందజేసి శాలువాలతో సత్కరించారు.

# నిర్మాన్ ఆర్గనైజేషన్ తో ఆర్ట్స్ కాలేజీ ఎం ఓ యు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ తో సహా అనేక కంపెనీలతో డైరెక్ట్ గా టైయాప్ కలిగి ఉన్న నిర్మాన్ ఆర్గనైజేషన్తో ఈరోజు మెమొరాండం ఆఫ్ అండర్స్టాండింగ్ రెండు సంవత్సరాలకు గాను చేసుకుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలియజేశారు. ఈ ఎం ఓ యుతో ఆర్ట్స్ కాలేజీలో చదువుతున్న ప్రతి విద్యార్థికి ఇన్ఫోసిస్ మైక్రోసాఫ్ట్ తో పాటు ఇంకా అనేక కంపెనీలతో డైరెక్ట్ గా ట్రైనింగ్ పొందడం కాకుండా రిక్రూట్మెంట్ అయ్యే అవకాశం కలుగుతుంది.ఈ కార్యక్రమంలో నిర్మాన్ ఆర్గనైజేషన్ నుంచి మేనేజర్ నరేష్ , ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ నుంచి ట్రైనింగ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ ఎల్. జితేందర్ సభ్యులు అజ్మీర రాజేష్ సీనియర్ ఫ్యాకల్టీ డాక్టర్ బిక్షపతి పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకునే మన నాయకుడు నన్నపునేని నరేందర్

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 40వ డివిజన్‌లో రెండు రోజుల క్రితం దుండగులు ధ్వంసం చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని సావిత్రిబాయి పూలే కాంస్య విగ్రహాలను పునఃప్రతిష్ఠించేందుకు ఆ రోజున ఇచ్చిన హామీ మేరకు గురువారం గ్రేటర్ వరంగల్ తొలి మేయర్ వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా విచ్చేసి శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా నన్నపునేని నరేందర్ మాట్లాడుతూ సమాజ సంస్కరణకు మార్గదర్శకులైన మహాత్మ జ్యోతిరావు పూలే మరియు సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సమానత్వం, విద్యా ప్రగతికి కృషి చేస్తాం" అని తెలిపారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు, 24 డివిజన్‌ల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఇన్‌చార్జీలు, బీసీ నాయకులు, యువజన నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులను రైతులకు చెల్లించాలి

ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి.

రైతుల యాసంగి బోనస్ డబ్బులకై ఈనెల 25న చలో కలెక్టరేట్.

ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

రైతాంగం ఆరుగాలం కష్టించి పండించిన మొక్కజొన్న వరి పంటలకు కనీస మద్దతు ధర అమలయ్యే విధంగా ముందస్తు ప్రణాళికతో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం విడ్డూరంగా ఉందని అఖిల భారత రైతు సమాఖ్య ఏ ఐ కె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. తక్షణమే యాసంగి వరి ధాన్యం బోనస్ డబ్బులను రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. గురువారం నర్సంపేట పట్టణంలోని ఓంకార్ భవన్ లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాది రైతు ప్రభుత్వమని రైతు రాజ్యాన్ని తెస్తామని గొప్పలు చెప్తూ ఆచరణలో అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని యాసంగి సన్నధాన్యం పండించిన రైతులకు క్వింటాకు 500 రూపాయల బోనస్ అమ్మిన వెంటనే చెల్లిస్తామని చెప్పి రాష్ట్రంలో 23 లక్షల 36 వేల టన్నుల క్వింటాల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా తీసుకొని రైతులకు ఇవ్వాల్సిన 1168 కోట్ల రూపాయల బోనసు ను నాలుగు నెలలైనా జమ చేయకపోవడం ఎంతవరకు సమంజసం అన్నారు. అధిక వర్షాలతో యూరియా కొరతతో ప్రస్తుత వానాకాలం సీజన్లో రైతులు మొక్కజొన్న వరి పత్తి పంటలు వేసిన దిగుబడి తగ్గి పంటలు చేతికి వస్తున్న దశలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం అన్యాయం అన్నారు. రాష్ట్రంలోనే మొక్కజొన్నలు ముందుగా చేతికి అందే వరంగల్ జిల్లాలో రైతులు ఇప్పటికే నూటికి 70 శాతం మంది దళారులకు వ్యాపారులకు మద్దతు ధర కన్నా క్వింటాకు ఐదు వందల నుంచి 600 రూపాయల వరకు తక్కువకు అమ్ముకొని తీవ్రంగా దోపిడికి గురయ్యారని మొక్కజొన్నలన్నీ దళారులు కొన్న తర్వాత ఇప్పుడు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు తెరవడం ఎవరి కోసమని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు వ్యవసాయ పంటల కొనుగోలు ప్రణాళిక లేకపోవడంతో రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని మద్దతు ధర లభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అలాగే యాసంగి వరి ధాన్యం అమ్మిన రైతులకు తక్షణమే బోనస్ డబ్బులను విడుదల చేసి రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు అందుకోసం ఈనెల 25న వరంగల్ చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు ఎమ్మెల్యేలు రైతులను ఆదుకునే విధంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి అందుకు అనుగుణమైన చర్యలు చేపట్టాలని లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐకేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కేశెట్టి సదానందం యూపీఎన్ఎం జిల్లా కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి కలకొట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రభుత్వంమహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ

-హనుమకొండ జిల్లా

- శిశు గృహలో ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.


తెలంగాణ ప్రభుత్వం
మహిళలు, పిల్లలు, దివ్యాంగులు & వయోవృద్ధుల సంక్షేమ శాఖ
హనుమకొండ జిల్లా
ఉద్యోగ ప్రకటన

| Name of the Position | Job Description/ Responsibilities | Type of Recruitment | No. of Positions available | Eligibility Criteria | Salary per Month | Age Specification (as on 1st July, 2025) |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| Nurse | Providing Medical Assistance/ Care to the Children in the SAA | Contractual | 1 | Should be qualified Medical Personnel. With relevant qualification ANM, etc., | Rs. 11,916/- | 25 to 35 years |
| Chowkidar | Secures premises and personnel by patrolling property. Monitoring Surveillance equipment. Inspecting buildings, equipment and access point. Permitting entry, obtain help by sounding alarms | Contractual | 1 | Committed and agile person with no past record of moral turpitude and a person who does not have additions like drinking alcohol, chewing gutka etc., | Rs. 7,944/- | 25 to 50 years |

తేది 24-10-2025 ఉదయం 10.30 గం.ల నుండి 31-10-2025 సాయంత్రం 5 గం.ల వరకు దరఖాస్తులు సమర్పించవలెను.
సెల్: 9440814433

తెలంగాణ ప్రభుత్వం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ హనుమకొండ పరిధిలోని శిశు గృహలో ఒప్పంద ప్రాతిపదికన నర్స్, చౌకిదార్ ఉద్యోగాల నియామకానికి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి తెలియచేసారు.అర్హత, అనుభవం, వయసు, తదితర పూర్తి వివరాలకు హనుమకొండ సుబేదారిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం కలెక్టరేట్, జీ1, జీ2 బ్లాక్ లో ఉన్న జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను సంబందిత దృవ పత్రాలు జత చేసి ఈనెల ఇరవై నాలుగవ తేది నుంచి ముప్పై ఒకటవ తేది లోపు మా కార్యాలయంలో సమర్పించాలని, అర్హులైన మహిళా అభ్యర్థులను మౌఖిక పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని, నర్సు ఉద్యోగానికి 11,916/- లు, చౌకిదార్ కు 7944/- ల వేతనం చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ ఉద్యోగ ప్రకటనను ఎలాంటి కారణాలు తెలుపకుండా రద్దు చేసే పూర్తి అధికారం జిల్లా కలెక్టర్, హనుమకొండ కి కలదని జిల్లా సంక్షేమ అధికారి జె జయంతి పేర్కొన్నారు.

# సికేం హాస్పిటల్లో కొండ మురళీధర్ రావు జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసిన

రోగులకు పండ్లు పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు

గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్,

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రియతమ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదిన సందర్భంగా వరంగల్ కూరగాయల మార్కెట్ వర్తక సంఘం అధ్యక్షులు జారతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసి కూరగాయల మార్కెట్లో భారీ కేక్ కట్ చేసిసికేఎం హాస్పిటల్ లో పేద రోగులకు పండ్లు పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కొండా మురళీధర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు అన్నారు మరెన్నో జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు ఇంకా ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులు గులాం సర్వర్ మున్న, వల్లూరు బాబురావు, మజీద్ మహమ్మద్ బాబా, టిపిసిసి కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారతి రమేష్, కార్పొరేటర్ చింతాకు అనిల్, కాంగ్రెస్ నాయకులు భాషాపాక సదానందం, గూడ రమ్య నవీన్, ఎర్రం కమల్, వ్యాపారస్తులు జారతి వెంకటేశ్వర్లు, కాసర్ల రాజు ,పర్ష గోపి, హరి నాగరాజు, బుజ్జా కొండ శ్రీను, చుక్క రవి, పరిష విటల్ , పిన్న మల్లేశం, మిట్టపల్లి సంజయ్, బొత్త చందర్, శాబాద్ రాణదీపు, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు నుంచి ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు చర్యలు

అధికారులను మభ్యపెట్టి రవాణా చేస్తే

కఠిన చర్యలు -సీఐ మురళి.

ముదిగొండ, అక్టోబర్ 23,

నీలగిరి వార్త.



ముదిగొండ మండలంలోని గంధసిరి, పెద్దమండవ మన్నేర్ల నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పోలీసులు చర్యలు ప్రారంభించారు. అక్రమ రవాణాకు తావు లేకుండా మున్నేరు వద్ద ఉన్న మార్గాల్లో గాడి తీయించారు.ఇకపై గంధసిరి, పెద్దమండవ మన్నేర్ల నుంచి ఇసుక రవాణా ఒక్క ర్యాంప్ ద్వారానే కొనసాగుతుంది. తహసీల్దార్ ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల కూపన్లపై మాత్రమే ఇసుక రవాణా అనుమతిస్తామని అధికారులు తెలిపారు.అధికారులను మభ్యపెట్టి అక్రమంగా ఇసుక రవాణా చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మురళి హెచ్చరించారు.

# కొండ మురళి జన్మదిన సందర్భంగా విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, కం బాక్స్, పెన్నులు పంపిణీ

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రియతమ నాయకుడు మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని వరంగల్ తూర్పు నియోజకవర్గం 20వ డివిజన్ లోని నరేంద్ర నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బత్తుల వినోద్ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ నల్గొండ రమేష్ సిటీ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు నారగోని స్వప్న మురళి గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తోట హరీష్ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి గిరి గిరి పుష్ప, వరంగల్ జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ సోమ.లక్ష్మి,డివిజన్ అధ్యక్షులు 21,19,41 అధ్యక్షులు కొమ్ముల సందీప్, దాసరి రాజేష్, మంద సన్నీ, 18 వ డివిజన్ కింగ్ సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మరుపట్ల సాయి,కొండ వీరాభిమాని పోలేపాక యేసు 19వ డివిజన్ అధ్యక్షురాలు రాజమణి పాల్గొని విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు,కంబాక్సు పెన్ను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం నల్గొండ రమేష్ మాట్లాడుతూ మా అభిమాన నాయకుడు కొండ మురళీధర్ రావు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి పేదలకు ఎప్పుడు సేవ చేసేలా భగవంతుని శక్తి నివ్వాలని ప్రార్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో లికాంగ్రెస్ నాయకులు నాగోతు మురళి, సిరిమల చెన్నమలు, కూచన రవి,ఇనుగాల బాబు, కటుకూరి అన్వేష్, ఎం డి అఫ్జల్, కొమ్ముల ప్రదీప్, వెంకన్న,మరియు కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు కొండ అభిమానులు పాల్గొన్నారని వారు తెలిపారు.

# మదర్ తెరిసా మానసిక వికలాంగుల కేంద్రంలో ఘనంగా

మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి జన్మదిన వేడుకలు .

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గురువారం కాశిబుగ్గలోని మదర్ తెరిసా మానసిక వికలాంగుల ఆశ్రమంలో పెద్దలు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కొండా మురళీధర్ రావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగినది. ఇక్కడ దుప్పట్ల పంపిణీ కేక్ కట్ చేసి మానసిక వికలాంగులకు ఆయన పుట్టిన రోజున వాళ్ళందరికీ కూడా కొండా మురళి అండదండలు ఈ రాష్ట్రంలో ఈ తూర్పు నియోజకవర్గంలో వారు నిర్వహి స్తున్నటువంటి ప్రజాసేవ అభివృద్ధికి ఎల్లప్పుడు మేము వారి కార్యకర్తలుగా అనుచరులుగా వారు ఆయురారోగ్యాలతో ఉండాలని 100 సంవత్సరాలు వాళ్ళ ప్రజాసేవకే అంకితమై ఉండాలని కొండా దంపతులను ఎల్లప్పుడూ ప్రజలు ఆదరించాలని కోరుకుంటూ కొండా మురళీధర్ రావు అనేక ఆటుపోట్లు అడ్డుకొని ఎదురొడ్డి ప్రాణాలకు సైతం తెగించి ఈ రాజకీయాలలో తనదైన శైలిలో ఒక ప్రత్యేకత సాధించి నటువంటి వ్యక్తి బీసీ బిడ్డగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సుపరిచితుడుగా ఎదిగిన వ్యక్తి ఆయన రాజకీయ చతురతలో ఎంతటి వారైనా ఎన్ని అడ్డదారులు తొక్కిన వారికి ఎదురుగా నిలబడే అటువంటి శక్తి యుక్తులు కలిగిన వ్యక్తి కావున ఆయన ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉంటూ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించి ముందుకు సాగాలని వారి ఆధ్వర్యంలో మేము కూడా ప్రజలకు అందుబాటులో అనేక సేవలు చేయాలని కోరుకుంటూ వారి జన్మదిన వేడుకలు జరుపుకోవడంలో మేమందరం ఎంతో ఆనందదాయకంగా భావిస్తున్నాం, వారి జన్మదిన వేడుకలు కూడా ఈ విధంగా పేదలకు బడుగు బలహీన వర్గాలకు వికలాంగులకు పేదలకు అందరికి కూడా ఏదో విధంగా సహాయ సహకారాలు అందించడంలో కూడా మంచి కార్యక్రమాలు నిర్వ హిస్తామని వారు ఎల్లప్పుడూ ప్రజలకు అంకితంగా మంచి మనసుతో అభివృద్ధి పనుల్లో ముందుకు పోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నా .ఈ కార్యక్రమము కొత్తపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో కొండ అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కొత్తూరు రాజేష్ , కాగితోజు సోమన్న యువజన నాయకులు చిన్న పటేల్, రచ్చ పుల్లన్న, గోవర్ధన్, సుంచు భాస్కర్ మైసమ్మ గుడి చైర్మన్ తుంగ విజయ్, పోగుల విజయ్ సంఘీ రమేష్, బత్తిని హరీష్ గౌడ్, అనేకమంది కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొని విజయవంతం చేశారు.



# పార్టీ పరంగా ఎన్నికలు జరపాలనీ వద్దు ఆలస్యమైన చట్టబద్ధంగా 42శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి

జాతీయ పార్టీలకు చెందిన 16 మంది రాష్ట్ర ఎంపిలు చిత్త శుద్ధితో తలిస్తే బిల్లుల ఆమోదం పొందడం ఖాయం

కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు రాహుల్ గాంధీ సైతం రాష్ట్రపతిని ప్రధానిని అఖిలపక్షాన్ని కల్పించి బిల్లుల ఆమోదంకై కృషి చేయాలి

కొండ దేవయ్య పటేల్ బీసీ జేఏసీ కన్వీనర్ తెలంగాణ రాష్ట్రం

పొలాస నరేందర్ జిల్లా అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ ఉత్తర తెలంగాణ

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

42 శాతం బీసీ రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలు జరుపుటకు సంబంధించిన బిల్లులకు కేంద్రం నేటి వరకు ఆమోదం తెలుపక పోవడం,రాష్ట్ర హైకోర్టు సుప్రీం కోర్టు ప్రతికూల తీర్పులు ఇవ్వడంతో పార్టీపర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు తగిన నిర్ణయాలు గైకొనబోతున్నట్లుగా తెలుస్తున్నదని, రాష్ట్ర బీసీ జేఏసి కన్వీనర్ కొండ దేవయ్య పటేల్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ లు పేర్కొన్నారు పార్టీ జరపాలని బీసీ వర్గాలు కోరుకుంటున్నందున,కొత్త రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపాలని ప్రభుత్వాన్ని కొండ దేవయ్య, పొలాస నరేందర్ కోరారు రెండు జాతీయ పార్టీలకు చెందిన ఎంపీలు,కేంద్ర మంత్రులపై ఒత్తిడి పెంచేందుకు ప్రయత్నాలు కొనసాగించాలని,కేంద్ర మంత్రులు బండి సంజయ్,కిషన్ రెడ్డిలు చొరవ తీసుకొని అఖిలపక్షంను రాష్ట్రపతిని,ప్రధానిని కల్పించాలని,పెండింగ్ బిల్లుల ఆమోదంకై కృషి చేయాలని,రాహుల్



గాంధీ పార్లమెంట్లో బిల్లుల గురించి ప్రశ్నించాలని,పార్లమెంటును స్తంభింపజేసి, అఖిలపక్షంతో,బీసీ జేఏసి నేతలతో ఢిల్లీని దిగ్బంధించి రిజర్వేషన్లను సాధించాలని దేవయ్య,నరేందర్లు విజ్ఞప్తి చేశారు.
రెండు జాతీయ పార్టీలు పరస్పర విమర్శలకు తావులేకుండా సమిష్టిగా సమన్వయంతో సమాలోచనలతో కేంద్రంపై ఒత్తిడి పెంచి రిజర్వేషన్లను సాధించి బీసీ బిడ్డలకు న్యాయం చేకూర్చాలని దేవయ్య,నరేందర్ ల్లు జాతీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

# రాజన్న ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ పూజలు

స్వస్తి వాచకంతో స్వాగతం పలికిన అర్చకులు

నాగిరెడిఅద్దాల మంటపంలో ఆశీర్వాదం అందజేత

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో ఇంచార్జి కలెక్టర్ గరిమా అగ్రవాల్ ప్రత్యేక పూజలు చేశారు. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్లగా ఆలయ అర్చకులు స్వస్తి వాచకంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి అర్చకులు ఆశీర్వచనం అందజేశారు.
ఇంచార్జి కలెక్టర్ దంపతులకు ఆలయ ఏఈవో బ్రహ్మన్నగారి శ్రీనివాస్ స్వామివారి, అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదం అందజేశారు కార్యక్రమంలో తహసీల్దార్ విజయ ప్రకాష్ రావు ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.



# నిరుపేద కుటుంబం నుండి పది మందికి ఉపాధి కల్పించే ప్రదాతగా సాయిరాం యాదవ్

లింగంపల్లి కుర్దు గర్వించదగ్గ ప్రస్థానం

లింగంపేట్ మండల్, కామారెడ్డి జిల్లా:

సామాన్య నేపథ్యం నుంచి అసామాన్య విజయాలు సాధించిన కొందరి ప్రస్థానాలు నిజంగానే స్ఫూర్తిదాయకం.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

కామారెడ్డి జిల్లా లింగంపేట్ మండలంలోని మారుమూల గ్రామం లింగంపల్లి కుర్దు గ్రామంలో పుట్టిన సాయిరాం యాదవ్ . బతుకు దేవుడు కోసం సుదూర దేశాలకు పయనమై, రూపాయి కూడా పెట్టుబడి లేకుండా ప్రారంభించిన ఆయన ప్రయాణం నేడు ఎంతో మందికి గర్వకారణంగా మారాడు. విదేశాల్లో కష్టపడి, అంచెలంచెలుగా ఎదిగి, తిరిగి సొంత గడ్డకు వచ్చి వ్యాపారవేత్తగా, రాజకీయ నాయకుడిగా చెరగని ముద్ర వేశారు. విదేశీ ప్రయాణం: కష్టం, పట్టుదలే పెట్టుబడినిరుపేద కుటుంబంలో జన్మించిన సాయిరాం యాదవ్, మెరుగైన జీవితం కోసం విదేశాలకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. జేబులో రూపాయి కూడా లేని స్థితిలో, కేవలం తన ఆత్మవిశ్వాసం, పట్టుదలను మాత్రమే పెట్టుబడిగా తీసుకున్నారు. అక్కడ అత్యంత కష్టపడి పనిచేసి, అవకాశాలను అందిపుచ్చుకుంటూ ఆర్థికంగా స్థిరపడ్డారు. విదేశాల్లో ఆయన సాధించిన విజయం కేవలం డబ్బు పరంగానే కాక, వ్యాపార నిర్వహణ, నాయకత్వ లక్షణాలను నేర్పింది.తిరుగు ప్రయాణం: సొంత ఊరి సేవకే అంకితంఎంత ఎదిగినా, తన పుట్టిన ఊరిని, సొంత మనుషులను ఆయన మర్చిపోలేదు. విదేశీ ప్రస్థానం ముగించుకొని తిరిగి లింగంపల్లి కుర్దు గ్రామానికి వచ్చిన సాయిరాం యాదవ్, తాను కష్టపడిన సంపదను పది మందికి మేలు చేయడానికే వినియోగించాలని సంకల్పించారు. వ్యాపారవేత్తగా: పది మందికి ఉపాధి కల్పించడానికి సొంత ఊళ్లో (లింగంపేట్ గ్రామంలో) వ్యాపారాలు స్థాపించి, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించారు. ఒకప్పుడు ఉద్యోగం కోసం విదేశాలకు వెళ్లిన వ్యక్తి, నేడు పది మందికి ఉద్యోగం ఇచ్చే స్థాయికి ఎదగడం నిజంగా గొప్ప విషయం. ఆయన వ్యాపార విధానాలు యువతకు ఆదర్శంగా నిలిచాయి. రాజకీయాల్లో చెరగని ముద్రవ్యాపార విజయాలతో పాటు, సాయిరాం యాదవ్ రాజకీయాల్లో కూడా క్రియాశీలకంగా మారారు. ప్రజలకు సేవ చేయాలనే తపనతో రాజకీయాల్లోకి వచ్చి, తనదైన శైలిలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ఆయన చిత్తశుద్ధి, నిబద్ధత కారణంగా రాజకీయాల్లో కూడా ఆయనకు మంచి గుర్తింపు లభించింది. ప్రజాసేవలో ఆయన వేస్తున్న ముద్ర, యువ నాయకులకు మార్గదర్శకమైంది. గర్వకారణం స్ఫూర్తిదాయక ప్రస్థానం లింగంపల్లి కుర్దు అనే మారుమూల గ్రామం నుంచి వచ్చి, రూపాయి పెట్టుబడి లేకుండా కష్టపడి, కోట్లాది రూపాయల సంపదను ఆర్జించి, దాన్ని సొంత గడ్డపైనే పెట్టుబడిగా పెట్టి, పది మందికి జీవితం ఇచ్చిన సాయిరాం యాదవ్ ప్రస్థానం నేటి యువతకు గొప్ప స్ఫూర్తి. ఆయన కేవలం ఒక వ్యాపారవేత్తగానో, నాయకుడిగానో కాకుండా, తన ప్రాంతానికి గర్వకారణంగా నిలిచిన ఆదర్శమూర్తి. సాయిరాం యాదవ్ వంటి వ్యక్తులు మరిన్ని విజయాలు సాధించాలని, ఆయన సేవలు మరికొంత మందికి ఆదర్శంగా నిలవాలని ఆశిద్దాం.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రచారం జోరు

విజయం తథ్యం అంటున్న మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల ప్రచారం రోజురోజుకు వేడెక్కుతోంది. భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ తమ అభ్యర్థి మాగంటి సునీత గెలుపు కోసం వ్యూహాత్మకంగా ముందుకు సాగుతోంది. ఈ ప్రచారంలో భాగంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ప్రజల మద్దతు కూడగడుతున్నారు.
ముఖ్యంగా, మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ మరియు నాగిరెడ్డిపేట్ బిఆర్ఎస్ నాయకులు వంశీ గౌడ్ ప్రచారంలో చురుకుగా పాల్గొంటూ దూసుకుపోతున్నారు. వారు నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలో విస్తృతంగా పర్యటిస్తూ, మాగంటి సునీతకు మద్దతుగా ఓటర్లను కలుస్తున్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల నుండి అద్భుతమైన స్పందన లభిస్తోందని తెలిపారు. “గత పదేళ్లలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు గుర్తుంచుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర నిరాశ ఉంది. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయం, ఇది తథ్యం” అని ఆయన ధీమా వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు, ఇతర ముఖ్య నాయకులు కూడా ప్రచార బాధ్యతలు చేపట్టి, విస్తృత ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారు. ఈ ఉప ఎన్నికల విజయం ద్వారా రాష్ట్ర రాజకీయాల్లో తమ బలం ఏమాత్రం తగ్గలేదని నిరూపించుకోవాలని బిఆర్ఎస్ పట్టుదలతో ఉంది.ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపేట్ మండల బిఆర్ఎస్ కార్యకర్తలు యువ నాయకులు వంశీ గౌడ్ పలువురు నియోజకవర్గం కార్యకర్తలు పాల్గొన్నారు.



# నమస్తే తెలంగాణ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడి

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

హనుమకొండలో నమస్తే తెలంగాణ కార్యాలయంపై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడిని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల రవి గౌడ్ తీవ్రంగా ఖండించారు.
సిరిసిల్ల తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో కంచర్ల రవి గౌడ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ నాయకులు తమ ప్రజా పాలనను అర్థం చేసుకోలేక మీడియాపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి ముప్పు అని పేర్కొన్నారు. “ఇది ఇందిరమ్మ రాజ్యమా, ప్రజా పాలన అంటే దాడులేనా?” అని ప్రశ్నించారు. అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెస్తున్న పత్రికపై దాడి జరగడం దుర్మార్గమన్నారు. దాడికి పాల్పడిన వారిని ప్రభుత్వం వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.




# వ్యాస రచన పోటీలు నిర్వహించిన వేములవాడ రూరల్ పోలీస్

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**





ఫ్లాగ్ డే సందర్భంగా విద్యార్థుల కు వ్యాస రచన పోటీలు నిర్వహణ- వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే) కార్యక్రమాల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాల లో 6 నుండి 10 తరగతి వరకు విద్యార్థులకు వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది అని ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ ఐ వెంకట్రాజం ప్రభుత్వ ఉన్నత పాఠశాల నూకలమర్రి ని సందర్శించి వ్యాస రచన నిర్వహణ ను పరిశీలించారు.విద్యార్థుల కు ఖీ అనే అంశం పై వ్యాస రచన నిర్వహించడం జరిగింది. ఇందులో మొదటి ముగ్గురు విద్యార్థుల కు బహుమతులు ఇవ్వటం జరుగుతుంది ఈ కార్యక్రమం లో నూకల మర్రి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పోస్టర్ విడుదల చేసిన ఎన్.రాధాకృష్ణ

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :**

నిరుద్యోగ యువత మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ అన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన ప్రచార పోస్టర్ లను బెల్లంపల్లి ఏ.ఎం.సి మైదానంలో గురువారం జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ ఆవిష్కరించారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న ప్రజా ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా బెల్లంపల్లిలో సుమారు 80 కి పైగా ప్రైవేటు కంపెనీల బృందాలతో మెగా జాబ్ మేళాను ఆదివారం నిర్వహిస్తున్నామని అన్నారు. జ ా బ ్ మేళాలో పాల్గొనదలిచిన నిరుద్యోగ యువత పోస్టర్ లో ఉన్న క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ మెగా జాబ్ మేళా ద్వారా నిరుద్యోగులు తమకు గల విద్యార్హతలకు సంబంధించిన ఉద్యోగాలను ఎంచుకునే అవకాశం కల్పిస్తున్నామని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్, బెల్లంపల్లి ఏ.ఐ.టి.యు.సి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, సి.ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షులు రమేష్, సివిల్ ఎస్.ఈ రాములు నాయక్, జి.ఎం.వి.టి.సి మేనేజర్ శంకర్, ఏఐటియుసి సీనియర్ నాయకులు చిప్ప నరసయ్య, ఏఐటియుసి మందమరి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, గోగర్ల శోభన్ బాబు సీనియర్ అధికారులు పాల్గొన్నారు.



# గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ను కలిసిన వెలిచాల రాజేందర్ రావు

**కరీంనగర్ జిల్లా ప్రతి నిధి**

**నీలగిరి వార్త:**

కరీంనగర్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ను కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తు మల్లేష్ రాజేందర్రావుకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రాజేందర్ రావు చర్చించారు. రాజేందర్ రావు వెంట కాంగ్రెస్ నాయకుడు అనంతుల రమేష్ ఉన్నారు.



# రఘువీర్ న్యాయవాది

**కరీంనగర్ జిల్లా**

**నీలగిరి వార్త:**



కరీంనగర్ కోర్టులో సీనియర్ వకీల్ సాబ్ గా ఉన్న తిరుకోవెల రఘువీర్... చిన్న మారుమూల ప్రాంతం నుండి వచ్చిన ఒక వకీల్ సాబ్ కదా... కరీంనగర్ లో1992లో వచ్చి ఒక క్లర్కుగా పని చేసి..బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా గెలవటం ఎన్నో కేసులు దిగ్విజయంగా గెలుచుకొని ఆదర అభిమానాలు పొందుతూ.. అంచలంచలుగా ఎదుగుతున్న వకీల్ సాబ్ తిరుకోవేల రఘువీర్.. కరీంనగర్ కోర్టులో అందరితో ప్రేమ అనురాగాలతో ఉంటూ సీనియర్ న్యాయవాదుల గా పనిచేస్తున్న వాళ్లతో, సిబ్బందితో కలిసిమెలిసి ఉంటున్నటువంటి వ్యక్తి రఘువీర్ న్యాయవాది, ప్రతి పోరాటంలో చురుకుగా పాల్గొని సమస్యలపై పోరాటం చేస్తున్న ఉంటాడు ఒక చిన్న స్థాయి నుండి వచ్చిన న్యాయవాదికి ఇంకా భవిష్యత్తులో ఎన్నో గొప్ప పదవులు రావాలని సంబంధించిన అభిమానులు కోరుతున్నారు. పేద ,ధనిక సంబంధం లేకుండా అందరూ తో కలిసి మెలిసి అనురాగం పంచుతూ ఉద్యోగరీత్యా అడ్వకేట్ గా ముందుకు సాగుతూ.. విద్యార్థి దశలో యూనియన్ లోచురుకుగా పనిచేసిన వ్యక్తిగా తెలంగాణ ఉద్యమంలో పాల్గొని ఉద్యమం కోసం ముందడుగు వేసిన న్యాయవాది రఘువీర్ .. మంచిపేరు సంపాదించుకున్న వ్యక్తిగా భవిష్యత్తులో ఇంకెన్నో గొప్ప పదవులు రావాలని స్నేహితులు కోరుకుంటున్నారు.

# తాడిపూడి గ్రామ సొసైటీలో ఉచిత మెగా వైద్య శిభిరం





**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో విశాల సహకార పరపతి సంఘం వారి సొసైటీ చైర్మన్ నామ కొండబాబు ఆధ్వర్యంలో.. సాయి స్ఫూర్తి హాస్పిటల్ (తాళ్లపూడి), అగర్వాల్ ఆసుపత్రి (రాజమండ్రి ),రమా డెంటల్ హాస్పిటల్(రాజమండ్రి) సహకారం తో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిభిరాన్ని కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఏఎంసీ చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్ హాజరయ్యారు. శాసనసభ్యులు మాట్లాడు.. పేద ప్రజల ఆరోగ్యభద్రత కోసం ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిభిరంలో అన్ని సౌకర్యాలు ఉన్నాయని అన్ని రకాల వ్యాధులకు వైద్య సేవలు పరీక్షలు చేయడం జరుగుతుందని, పరీక్షలు జరిపి మెరుగైన వైద్యం అందుస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులో తాడిపూడి రైతులు గ్రామస్తులు చుట్టుపక్కల ప్రజలి కి పలు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం నిర్వహించిన సొసైటీ చైర్మన్ నామ వెంకట సుబ్బారావు (కొండబాబు)ను శాసనసభ్యులు అభినందించారు.అనంతరం గ్రామంలో జిల్లా పరిషత్ నిధులు రూ. 13.50 లక్షల వ్యాయంతో మంజూరైన సిసి డ్రైన్స్ కి శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో లక్ష్మీ లావణ్య, సొసైటీ డైరెక్టర్లు సెక్రెటరీ బొర్రా రామచంద్రం, వ్యవసాయ అధికారి రుచిత గ్రామ పంచాయతీ సెక్రెటరీ తానేటి నవీన, టిడిపి నాయకులు సిద్ధ దుర్గాప్రసాద్ , తిరుమల శెట్టి సత్యనారాయణ, నామ నరేంద్ర కుమార్,జనసేన నాయకులు చెవ్వూరు బంగార్రాజు, చెవ్వూరి రాము, సొసైటీ సిబ్బంది కూటమి నాయకులు పాల్గొన్నారు

## సామాన్యుల జన్మదిన కార్యక్రమాల్లో పాల్గొన్నకురుమ సాయిబాబా ఎల్లారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

ప్రతిక్షణం ప్రజల మధ్యలో ఉంటూ ఈరోజు ఎల్లారెడ్డి మండలము ఎల్లారెడ్డి ప్రముఖ ద్విచక్రా వాహన మెకానిక్ సంతోష్ కు జన్మదిన సందర్భంగా ఈరోజు వారికీ కేక్ కటింగ్ చెప్పియడం జరిగింది .ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ నాగం గోపి మరియు ఇతర ఎల్లారెడ్డి మిత్రులు పాల్గొనడం జరిగింది.



## ఖిలా వరంగల్ లో ఘనంగా సదర్ సయ్యాట

**వరంగల్ బ్యూరో నిలగిరి వార్త.**

ఖిలా వరంగల్ మధ్య కోటలో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలు హర్యాన, కేరళ, హైదరాబాద్ నుంచి దున్నరాజు లను తీసుకొచ్చిన నిర్వాహకులుఖిలా వరంగల్ మధ్యకోటలోని యాదవ కమ్యూనిటీ హాల్ నుంచి ఖుష్ మహల్ వరకు డీజే, యాదవ డప్పు చప్పుల్ల మధ్య దున్నరాజులతో ర్యాలీప్రేక్షకులను ఆకట్టుకున్న దున్నరాజులు చేసిన విన్యాసాలు.ఉత్సవాలను తిలకించేందుకు యువత భారీగా తరలివచ్చిన ప్రజలు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓబీసీ చైర్మన్, కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ యాదవ కులస్తులు.



## వైన్ షాప్ లో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి నకిలీ మద్యమా కాదా అన్నది క్యూ. ఆర్. కోడ్ ద్వారా సులభంగా తెలుసుకోవచ్చుని, ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రతి విషయం ఎంతో పారదర్శకంగా అమలు చేస్తోందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. తాళ్లపూడి మండలానికి విచ్చేసిన సందర్భం లో తాళ్లపూడి మెయిన్ సెంటర్ లో ఉన్న వైన్ షాప్ లో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. మద్యం బాట్లను పరిశీలించి వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్ స్కాన్ చేశారు. ఆ స్కానర్ ఒరిజినల్ మద్యమాన్ని చూపించింది . శాసనసభ్యులు మాట్లాడుతూ, ప్రతిపక్షం వాళ్ళ తీరు చూస్తుంటే దొంగలే దొంగ దొంగ అన్నట్లుందని, వల్ల హయం లో కనీసం మద్యం కు చెల్లించే డబ్బు కూడా నగదు రూపం లోనే తీసుకున్నారని, ఏ ఖాతాకు డబ్బు వెళ్ళేదో తెలిసేది కాదని, నకిలి మద్యం గతపాలకులే కేసుల్లో ఉన్నారని , ఎన్డియే ప్రభుత్వం పూర్తి పారదర్శకత తోపని చేస్తోందని అన్నారు. వినియోగ దారులు సైతం మద్యం బాటిల్ పై ఉన్న క్యూ.ఆర్.కోడ్ ద్వారా నాణ్యమైన మధ్యాన్ని ఎమ్మార్పీ ధరను కూడా పొందవచ్చని శాసనసభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## మొ ర్రిగూడలో బాలల హక్కుపై అవగాహన కార్యక్రమం

**డుంబ్రిగుడ నీలగిరి వార్త ( ప్రతినిధి)**

మండలంలోని గసబ గ్రామ పంచాయతీ, మొర్రిగుడ గ్రామంలో జిల్లా బాలల సంరక్షణ విభాగం ఆద్వర్యంలో బాలల హక్కుల పరిరక్షణపై గురువారం అవగహన కార్యక్రమం నిర్వహించారు. బాలల సంరక్షణ విభాగం లీగల్ ఆఫీసర్ సీదరి. అశోక్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గసబ సర్పంచ్ పాంగి. సునీత హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగకుండా అందరు బాద్యత తీసుకోవాలని ఆమె కోరారు. ప్రతి ఆడ బిడ్డ చదువుకుని ఉన్నత స్థాయిలో రాణించాలనీ ఆమె చెప్పారు.ఆడ పిల్లలపై రోజురోజుకి లైంగిక వేధింపులు పెరిగిపోతున్నాయనీ మహిళల కోసం ప్రత్యేక చట్టాలు ఉందని, వాటిపై అందరు అవగాహనా కలిగి ఉండాలని కోరారు. పోక్సోచట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, మానవ అక్రమ రవాణా నిరోధక చట్టం వంటి చట్టాలు ఉన్నాయని ఆమె తెలిపారు ఆయన చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో గసబ మహీళపోలిసు కిల్లో. గాయత్రి, మొర్రిగుడ పాఠశాల ప్రాధనోపాధ్యాయులు,ఏఎన్ఎం రత్న కుమారి,అంగన్వాడీ,ఆశా కార్యకర్తలు, మహిళలు, పాఠశాల విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల విజయవంతానికి కృషి చేయాలి

### లక్ష్మణ్ ఠాగూర్. దివిటి కృష్ణయ్యల పిలుపు

### పాల్గొన్న అధికారులు ఎంపీడీవో ఎంపీడీవో

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

నాగిరెడ్డిపేట్ మండల్ గోపాల్పేట్ గ్రామంలోఇందిరమ్మ కమిటీ సభ్యులు అందరిని పిలిచి ఇందిరమ్మ ఇండ్లు సంపూర్ణంగా విజయవంతంగా చేయాలని కోరుతూ ఎలాంటి ఇబ్బందులు ఉన్న మేమున్నామంటూ ముందుకు వస్తున్న మన ఎంపీడీవో ఎంపీడీవో కుమార్ ఏం పేరు ఎంపీటీవో లలిత కుమారి ఆధ్వర్యంలో ఎంపీ ఓ చారి మరియు కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్ మైనార్టీ అధ్యక్షులు ఇమామ్ సబ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య మాజీ సర్పంచ్ ధనుంజయ్ మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.



## సంద్రపాటి ప్రసాద్ 4వ వర్ధంతి కార్యక్రమానికి హాజరైన

### జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఇమ్మడి కాశీనాథ్

**మార్కాపురం అక్టోబర్ 23 నీలాగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం నియోజకవర్గ కార్యాలయంనందుదళితఉద్యమనేత, బహుజన నాయకులు క్రీ? శ్రే? శ్రీ సంద్రపాటి ప్రసాద్ 4వ వర్ధంతి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ ఇమ్మడి కాశీనాథ్ హాజరై వాచిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఇమ్మడి కాశీనాథ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు దూదేకుల మస్తానయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బొందిలి కాశీరామ్ సింగ్, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, బెల్లంకొండ రామకృష్ణ, ఖాలీద్, సంద్రపాటి ఖాలేబ్, సంద్రపాటి సూర్య ప్రకాష్, సంద్రపాటి భాస్కర్, ఎనిబెర కిషోర్, బూదాల సతీష్, ఎలకపాటి రోజ్ పవన్, దారివేముల ప్రదీప్, దారివేముల సందీప్, ఆదినారాయణ, ఎలిశెట్టి భరత్, పిచ్చయ్య, ఓర్సు సత్యనారాయణ మరియు సంద్రపాటి ప్రసాద్ యువసేన పాల్గొన్నారు.




## పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు:- రక్తదానం ప్రాణాపాయంలో ఉన్న వారి ప్రాణాలు కాపాడుతుందని, ప్రతి ఒక్కరు రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ అన్నారు. పోలీసు అమరవీరు సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా కొవ్వూరు ప్రభుత్వం ఆస్పత్రి లో కొవ్వూరు సబ్ డివిజన పోలీసు అధికారి జి దేవకుమార్ ఆధ్వర్యంలో పట్టణ సిఐ విశ్వం పర్యవేక్షణలో గురువారం కొవ్వూరు ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరంలో సబ్ డివిజన్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు సిబ్బంది, యువత తరలి వచ్చి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ దేవకుమార్ మాట్లాడుతూ ఎప్పుడు ఎవరు రక్తదానం చేసిన ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాల్లో నే రక్తాన్ని దానం ఇవ్వాలని డీఎస్పీ పిలుపునిచ్చారు. ఎందుకంటే ప్రభుత్వాసుపత్రులకు అత్యధికంగా పేద, మధ్యతరగతి వారే వైద్యం కోసం ఎక్కువగా వస్తారని, ఆపదలో ఉన్న వారికి ఎంతగానో మనం చేసిన రక్తదానం ఉపయోగపడుతుందని పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా భారీ ఎత్తున పోలీసులు యువత తరలివచ్చి రక్తదానం చేయడం అభినందనీయమన్నారు డిఎస్పి అన్నారు. ఈ నెల 21 ప్రారంభమైన పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను రోజుకొక కార్యక్రమంగా చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు డివిజన్ పరిధిలోని సీఐ లు, ఎస్ఐ లు, సిబ్బంది ఆసుపత్రి సూపర్డెంట్ పాల్గొన్నారు.




## ఆచూకీ తెలిపిన వారికి ప్రోత్సాహక బహుమతి కలదు

**మార్కాపురం,అక్టోబర్ 23:నీలాగిరి వార్త ప్రతినిధి.**

మార్కాపురం పట్టణంలోని శివాజీ నగర్ 5 వ లైన్ కు చెందిన దోగిపర్తి వెంకట నారాయణ అను వ్యక్తి ఇంటి నుండి వెళ్లి గత కొంతకాలంగా తిరిగి ఇంటికి రాలేదని తండ్రి దోగిపర్తి గురవయ్య ఆందోళన వ్యక్తం చేశారు..తన కుమారుడి ఆచూకీ కోసం అన్ని విధాలుగా ప్రయత్నం చేశామన్నారు.. వెంకటనారాయణ ఆచూకీ తెలిపిన వారికి ప్రోత్సాహక బహుమతి అందిస్తామని తెలిపారు..ఆచూకీ తెలిసినవారు 7731074421 అను నెంబర్ ను సంప్రదించాలని కోరారు...



# గ్రీన్ శారీలో మెహరీన్ మెరుపులు

టాలీవుడ్ యంగ్ బ్యూటీ మెహ్రీన్ ఫిర్జాదా గురించి ఎంత చెప్పినా తక్కువే. ఈ అమ్మడు టాలీవుడ్‌లో చాలా సినిమాలే చేసింది కానీ స్టార్ హీరోయిన్‌గా మాత్రం గుర్తింపు సంపాదించుకోలేకపోయింది. ప్రస్తుతం ఈ చిన్నది అడపాదడపా సినిమాలు చేస్తూ కెరీర్ కొనసాగిస్తుంది. ముఖ్యంగా ఈ ముద్దుగుమ్మ ఇప్పుడు బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ ఫుల్ బిజీ అయిపోతుంది. మెహ్రీన్ ఫిర్జాదా, 2016లో వచ్చిన కృష్ణగాడి వీర ప్రేమగాథ సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది, తన ఫస్ట్ సినిమాతోనే అందం, అభినయంతో అందరినీ ఆకట్టుకుంది. తన క్యూట్ క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్‌తో అందరినీ తనవైపు లాక్కుంది. ఆ తర్వాత ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఇక ఈ సినిమా తర్వాత మెహ్రీన్‌కు వరసగా ఆఫర్స్ క్యూ కట్టాయి. దీంతో వరస సినిమాలతో ఫుల్ బిజీ అవుతుంది, స్టార్ హీరోయిన్‌గా సత్తా చాటుతుందని అందరూ అనుకున్నారు. కానీ ఎవరూ ఊహించని విధంగా ఈ ముద్దుగుమ్మ కెరీర్ డౌన్ ఫాలోఅయ్యింది. మొదటి సినిమా సూపర్ హిట్ అందుకుంది. తర్వాత చేసిన సినిమాల్లో చాలా వరకు ఫ్లా అయ్యాయి. మహానుభావుడు, ఎఫ్2, ఎఫ్3 వంటివి మాత్రమే ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇక ఈ ముద్దుగుమ్మ నటించిన సినిమాలు ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మకు కూడా ఆపర్స్ రావడమే కరువైపోయింది. దీంతో ఈ బ్యూటీ బాలీవుడ్ పై ఫోకస్ పెట్టి అక్కడ సినిమాలు చేయడానికి రెడీ అవుతున్నట్లు ఇండస్ట్రీలో గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా గ్రీన్ కలర్ శారీలో అందంగా ముస్తాబై, తన అంద చందాలతో అందరి మనసు దోచేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫోటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# రాశీకన్నా భర్త ఏడాదికి ఎంత సంపాదిస్తున్నాడో ఎలుసా..?

తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు రాశీ ఖన్నా. తెలుగులో ఊహలు గుసగుసలాడే సినిమాతో ఎంట్రీ ఇచ్చిన రాశీ.. తొలి చిత్రంతోనే నటిగా ప్రశంసలు అందుకుంది. తక్కువ సమయంలోనే ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. ఢిల్లీకి చెందిన ఈ అమ్మడు.. చిన్నప్పటి నుంచి ఆఫీసర్ కావాలనుకుంది. అందుకే చదువుల్లో ముందుండేది. అయితే అనుకోకుండా సినీరంగం వైపు అడుగులు వేసింది. మొదట్లో చిన్న చిన్న ప్రకటనలు చేసిన రాశీ ఖన్నా.. ఆ తర్వాత హిందీలో పలు సినిమాల్లో నటించింది. 2013లో మద్రాస్ కేఫ్ సినిమాతో బాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. తెలుగుతోపాటు తమిళంలో వరుస అవకాశాలు అందుకుంటూ బిజీ హీరోయిన్ మారిపోయింది. జిల్, మనం, జోరు, శివమ్, బెంగాల్ టైగర్, సుప్రీమ్, జై లవ కుశ వంటి చిత్రాల్లో నటించి మెప్పించింది. చాలా కాలంగా వరుస సినిమాలతో దక్షిణాదిలో చక్రం తిప్పిన ఈ బ్యూటీ.. ఇప్పుడు హిందీ సినిమాలపై ఫోకస్ పెట్టింది. కొన్నాళ్లుగా హిందీలో వరుస సినిమాల్లో నటిస్తుంది. చాలా కాలం తర్వాత ఇటీవలే తెలుసు కదా సినిమాతో రీఎంట్రీ ఇచ్చింది. సిద్ధు జొన్నలగడ్డ హీరోగా నటించిన ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. దీపావళి పండగ సందర్భంగా అడియన్స్ ముందుకు వచ్చిన ఈ సినిమాకు పాజిటివ్ రివ్యూస్ వచ్చాయి. ఈ క్రమంలోనే తాజాగా బుల్లితెరపై ఓ షోలో పాల్గొన్న రాశీ ఖన్నా.. తనకు కాబోయే భర్త గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. తెలుసు కదా సినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ షోలో శ్రీనిధి శెట్టితో కలిసి పాల్గొంది రాశీ ఖన్నా. ఈ క్రమంలోనే మీకు కాబోయే భర్త ఎలా ఉండాలి ? ఎలాంటి క్వాలిటీస్ ఉండాలి అని అడగ్గా.. ఇద్దరు హీరోయిన్స్ బోర్డు పై రాసి చూపించారు. ఇందులో రాశీ తన కాబోయే భర్త గురించి రాసిన కామెంట్స్ వైరలవుతున్నాయి. తన కాబోయే భర్త వయసు 35 నుంచి 38 ఏళ్ల మధ్య ఉండాలని.. హైట్ 5 అడుగుల 9 అంగుళాల నుంచి 6 అడుగుల 3 అంగుళాల మధ్య ఉండాలని రాసింది. అలాగే బరువు 85 కేజీలు ఉండాలని..ఆస్తులు పెద్దగా ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది. యాక్టర్ కానీ, డాక్టర్ గానీ అయితే ఓకే అని.. ముఖ్యంగా ఏడాదికి కోటి రూపాయల శాలరీ ఉండాలని చెప్పడంతో అందరూ షాకయ్యారు.



# బీచ్‌లో మడొన్నా సెబాస్టియన్ అందాల ఆరబోత

ప్రస్తుతం సోషల్ మీడియాలో ఓ వయ్యారి షేర్ చేసిన ఫోటోస్ తెగ వైరలవుతున్నాయి. పైన ఫోటోలో బీచ్ లో బ్లాక్ డ్రెస్ లో అందాల బీభత్సం సృష్టిస్తున్న హీరోయిన్ ఎవరో గుర్తుపట్టారా.. ? తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తూ తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. తక్కువ సమయంలోనే తనదైన ముద్ర వేసింది. ఆమె మరెవరో కాదండి. హీరోయిన్ మడొన్నా సెబాస్టియన్. నటనతోనే కాదు.. గ్లామర్ తో కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తాజాగా బీజ్ ఒడ్డున సేద తీరుతూ అందుకు సంబంధించిన ఫోటోలను షేర్ చేసింది. బ్లాక్ కలర్ అవుట్ ఫిట్ లో అందాలు ఆరబోస్తూ సముద్రుడికే చెమటలు పట్టించేలా అందాలతో హీటెక్కించేసింది ఈ ముద్దుగుమ్మ. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ సోషల్ మీడియాలో తెగ వైరలయ్యాయి. దీంతో ఈ బ్యూటీ అందం రోజు రోజుకీ పెరుగుతుందని నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. అంతేకాదు.. ఈ బ్యూటీకి రోజు రోజుకీ ఫాలోవర్స్ సైతం పెరిగిపోతున్నారు. ప్రేమమ్ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన ఈ అమ్మడు మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ తర్వాత శ్యామ్ సింగరాయ్ సినిమాతో తెలుగు ప్రేక్షకులను ఫిదా చేసింది. ప్రస్తుతం తెలుగు, తమిళం, మలయాళం భాషలలో నటిస్తుంది. బెంగళూరులోని క్రైస్ట్ యూనివర్సిటీ నుండి బ్యాచిలర్ ఆఫ్ కామర్స్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసింది. ఆ తర్వాత సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చింది. ప్రేమమ్ సినిమాతో తొలిసారిగా వెండితెరకు పరిచయమైన ఈ అమ్మడు.. ఆ తర్వాత వరుస అవకాశాలు అందుకుంది. ఎక్కువగా తమిళం, మలయాళం భాషలలో నటించింది. ప్రస్తుతం ప్రభాస్, సందీప్ రెడ్డి కాంబోలో రాబోతున్న స్పిరిట్ చిత్రంలోనూ కీలకపాత్ర పోషిస్తున్నట్లు సమాచారం.

# రెడ్‌కలర్ డ్రెస్‌లో మెరిసిన శ్రీలీల

ఈ మధ్య అందాల ముద్దుగుమ్మ శ్రీలీల గ్లామర్ డోస్ పెంచుతూ, యూత్‌కు నిద్రలేకుండా చేస్తుంది. రోజు రోజుకు తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. తాజాగా ఈ బ్యూటీ రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అందంతో అందరినీ మాయ చేస్తుంది. పెళ్లి సందడి మూవీతో తెలుగు చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన చిన్నది శ్రీలీల. ఈ ముద్దుగుమ్మ గురించి ఎంత చెప్పినా తక్కువే. మొదటి సినిమా హిట్ అవ్వకపోయినా, ఈ అమ్మడు మాత్రం అందరి మనసు దోచేసుకుంది. తన డ్యాన్స్, నటన, అందంతో అందరినీ ఆకట్టుకుంది. పెళ్లి సంద%వ% తర్వాత ఈ ముద్దుగుమ్మకు వరసగా అవకాశాలు తలపు తట్టాయి. వచ్చిన ప్రతి ఛాన్స్ మిస్ చేసుకోకుండా, వరసగా సినిమాలు చేస్తూ తన అభిమానులను అలరిస్తుంది. ముఖ్యంగా ఈ బ్యూటీ దరవు సినిమాతో మంచి ఫేమ్ సంపాదించుకుంది. ఈ మూవీ తర్వాత చాలా సినిమాలు చేసినప్పటికీ అవి డిజాస్టర్ అయ్యాయి. దీంతో ఈ చిన్నదానికి తెలుగులో ఆఫర్స్ కాస్త తగ్గాయి. తర్వాత మళ్లీ పుష్ప2 సినిమాలో కిసక్కీ డ్యాన్స్‌తో విపరీతమైన క్రేజ్ సంపాదించుకుంది. ఈ సాంగ్‌లో ఈ అమ్మడు నటన, గ్లామర్‌కు ప్రతి ఒక్కరూ ఫిదా అయిపోయారు. దీని తర్వాత ఈ చిన్నదానికి వరసగా ఆఫర్స్ క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. ఇక ఎప్పుడూ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉండే ఈ చిన్నది, తాజాగా రెడ్ కలర్ ట్రెండీ వేర్‌లో తన అంద చందాలతో అందరినీ మాయ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి.





# రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్‌కల్

టాలీవుడ్ దర్శకుడు మారుతి–గ్లోబల్ స్టార్ ప్రభాస్ కాంబోలో వస్తోన్న మోస్ట్ అవెయిటెడ్ ప్రాజెక్ట్ రాజాసాబ్. హారర్ కామెడీ జోనర్‌లో పాన్ ఇండియా బ్యాక్‌డ్రాప్‌లో వస్తోన్న ఈ చిత్రంలో మాళవిక మోహనన్, ఇస్మార్ట్ భామ నిధి అగర్వాల్, రిద్ధికుమార్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. ప్రభాస్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ రాజాసాబ్ స్పెషల్ పోస్టర్ విడుదల చేశారు. కారు రూఫ్‌టాప్‌పై స్టైలిష్‌గా కూర్చున్న రాజాసాబ్‌కు గ్రాండ్ వెల్ కమ్ చెబుతున్న స్టిల్ ఇప్పుడు అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇప్పటికే రాజాసాబ్ ట్రైలర్‌ను లాంచ్ చేయగా.. కామెడీ, లవ్, రొమాన్స్, హారర్ లాంటి ఎలిమెంట్స్‌తో మారుతి మార్క్ కామెడీ టచ్‌తో సినిమా ఉండబోతున్నట్టు క్లారిటీ ఇచ్చేస్తుంది. ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా 2026 జనవరి 9న విడుదల చేయనున్నారు. మేకర్స్ చాలా రోజుల క్రితం రాజాసాబ్ గ్లింప్స్ లాంచ్ చేశారని తెలిసిందే. గ్లింప్స్‌లో ప్రభాస్ సూపర్ స్టైలిష్‌గా చేతిలో పూలబొకే పట్టుకొని అద్దంలో తనను తాను చూసుకుంటూ.. పూలు చల్లుతూ నయా లుక్‌లో కనిపిస్తూ అభిమానులకు విజువల్ ట్రీట్ ఇస్తున్నాడు. ఈ మూవీని పీపుల్ మీడియా ఫ్యాక్టరీపై టీజీ విశ్వప్రసాద్, వివేక్ కూచిబొట్ల సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు. రాజాసాబ్‌లో సంజయ్ దత్ సంజూబాబా పాత్రలో కనిపించబోతున్నాడు.

